## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో**
**పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 145 | volume: 1, Issue:145 | మంగళవారం 23 డిసెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధుల కరదీపిక ఆవిష్కరణ



**హైదరాబాద్ :** గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధుల విధులు, బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పించే ఉద్దేశంతో రూపొందించిన 'గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధుల కరదీపిక'ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. పంచాయతీ రాజ్ చట్టం–2018 ప్రకారం గ్రామ పంచాయతీలకు ఉన్న అధికారాలు, బాధ్యతలను స్పష్టంగా వివరించేలా ఈ పుస్తకాన్ని రూపొందించినట్లు అధికారులు తెలిపారు. మొత్తం 292 పేజీలతో రూపొందిన ఈ కరదీపికను తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ సిద్ధం చేసింది. గ్రామ స్థాయి పాలనలో ప్రజా ప్రతినిధులు చట్టబద్ధంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించేందుకు ఇది మార్గదర్శకంగా ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.నిఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.నిఈ కరదీపికను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధులందరికీ అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. గ్రామ పాలన మరింత పారదర్శకంగా, ప్రజల అవసరాలకు అనుగుణంగా సాగేందుకు ఇది దోహదపడుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

## స్కాలర్‌షిప్ బకాయిలకు పూర్తి విముక్తి



**హైదరాబాద్ :** విద్యకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్న ప్రజా ప్రభుత్వం, గత ప్రభుత్వ కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ బకాయిలను పూర్తిగా విడుదల చేసినట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖలకు మొత్తం రూ. 365.75 కోట్లను విడుదల చేసినట్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విద్య విషయంలో మాత్రం ప్రభుత్వం ఎప్పుడూ రాజీ పడబోదని, ఇది ప్రజా ప్రభుత్వ స్పష్టమైన నిబద్ధతని ఆయన పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజంలో సమూల మార్పులు సాధ్యమవుతాయని ఉప ముఖ్యమంత్రి అన్నారు. పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులు చదువుకు దూరం కాకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. స్కాలర్‌షిప్‌లు సకాలంలో అందితే విద్యార్థుల ఆత్మవిశ్వాసం పెరుగుతుందని చెప్పారు.ని రాష్ట్ర భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని పేర్కొన్న భట్టి విక్రమార్క, విద్యను సామాజిక అభివృద్ధికి ప్రధాన సాధనంగా భావిస్తూ ప్రభుత్వం ముందుకెళ్తోందని స్పష్టం చేశారు. విద్యార్థుల సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలు కొనసాగుతాయని ఆయన భరోసా ఇచ్చారు.

## హోంగార్డు పరీక్షకు రన్‌వేనే పరీక్షా కేంద్రం



**భువనేశ్వర్ :** హోంగార్డు నియామక పరీక్ష నిర్వహణలో ఒడిశా పోలీసులు వినూత్న ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. భారీ సంఖ్యలో అభ్యర్థులు హాజరుకావడంతో ఏకంగా విమాన రన్‌వేపైనే రాత పరీక్ష నిర్వహించాల్సి వచ్చింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఒడిశాలోని సంబల్‌పూర్ జిల్లాలో 187 హోంగార్డు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. అయితే పోస్టుల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ, దరఖాస్తుల సంఖ్య అసాధారణంగా పెరిగింది. నియామక పరీక్షకు 8,000 మందికిపైగా అభ్యర్థులు హాజరుకావడంతో, అంత మందికి ఒకే చోట పరీక్ష నిర్వహించడం పోలీస్ అధికారులకు పెద్ద సవాల్‌గా మారింది. హోంగార్డు పోస్టులకు కనీస అర్హత ఐదో తరగతి ఉత్తీర్ణత కాగా, ఉన్నత విద్యావంతులు కూడా వేల సంఖ్యలో దరఖాస్తు చేయడం చర్చనీయాంశమైంది. గ్రాడ్యుయేట్లు, ఇంజినీర్లు, ఎంసీఏ, ఎంబీఏ, కంప్యూటర్ సైన్స్ చదివినవారు, డిప్లొమా, ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులు సైతం ఈ ఉద్యోగాల కోసం పోటీ పడటం రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్య తీవ్రతను స్పష్టంగా చూపిస్తోంది. ఈ నేపథ్యంలో ఒడిశాలోని బీజేపీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి.

## తెలంగాణను వణికిస్తున్న చలి




**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రాన్ని తీవ్రమైన చలిగాలులు వణికిస్తున్నాయి. సోమవారం పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో రాష్ట్రంలోనే అత్యల్పంగా 5 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం రెడ్డిపల్లెలో 6.9 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డైంది. మొత్తం 33 జిల్లాల్లో 17 జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే దిగువకు చేరాయి. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో 7 డిగ్రీలు, ఆదిలాబాద్ జిల్లా అర్లిలో 8.3, వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట్‌లో 8.7, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో 9.5, కామారెడ్డిలో 9.7 డిగ్రీల చొప్పున కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్ నగరంతో పాటు శివారు ప్రాంతాల్లో రాత్రి వేళ చలి తీవ్రత మరింత పెరిగింది. హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుంది. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ ఏడు జిల్లాలకు కోల్డ్ వేవ్ హెచ్చరికలు జారీ చేసింది. ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఈ ప్రాంతాల్లో డిసెంబర్ 26 వరకు కనిష్ఠ ఉష్ణోగ్రతలు 5 నుంచి 10 డిగ్రీల మధ్య ఉండే అవకాశం ఉందని వెల్లడించింది. మరోవైపు హైదరాబాద్, హనుమకొండ, కరీంనగర్, వరంగల్‌తో పాటు మరో 15 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇక్కడ ఉష్ణోగ్రతలు 11 నుంచి 15 డిగ్రీల మధ్య ఉండొచ్చని అంచనా వేసింది. రానున్న 24 గంటల్లో హైదరాబాద్‌లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉదయం వేళ పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని, గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 28, 13 డిగ్రీలుగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ బులెటిన్‌లో పేర్కొంది.

## ఢిల్లీకి లేఖ రాస్తారు ఇప్పుడు తెలియదంటారా?




**హైదరాబాద్ :** పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు డీపీఆర్ తిరిగి వచ్చి ఏడు నెలలు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రంగా ప్రశ్నించారు. తెలంగాణకు 45 టీఎంసీలు చాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి లేఖ రాసిన విషయం అందరికీ తెలిసినదేనని, ఇప్పుడు మాత్రం 'మేమేమీ రాయలేదు' అంటూ బుకాయించడం సిగ్గుచేటని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ ప్రెస్‌మీట్ అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలమూరు–రంగారెడ్డి డీపీఆర్‌ను వెనక్కి తెచ్చి, 45 టీఎంసీలే చాలని చెప్పడం వెనుక ఎవరి ఆదేశాలున్నాయి? ఇది చంద్రబాబు డైరెక్షనా? అని రాష్ట్ర ప్రజలు తెలుసుకోవాలని అన్నారు.నిబీఆర్ఎస్ లేవనెత్తుతున్న సూటి ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా చిల్లర మాటలు మాట్లాడడం ఎందుకని హరీశ్ రావు ప్రశ్నించారు. 45 టీఎంసీలు చాలని లేఖ రాసిన వాస్తవాన్ని దాచిపెట్టి, ఇప్పుడు అబద్ధాలు చెప్పడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తన తప్పిదాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారంపై స్పష్టమైన వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి, ప్రభుత్వంపై ఉందని హరీశ్ రావు స్పష్టం చేశారు. నీటి ప్రాజెక్టుల విషయంలో తెలంగాణ హక్కులను తాకట్టు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని బీఆర్ఎస్ ఆధారాలతో సహా ప్రజల ముందు ఎండగడుతుందని ఆయన హెచ్చరించారు.

## శాన్‌ఫ్రాన్సిస్కోకు బెంగళూరు ముంబై నుంచి నేరుగా విమానాలు నిలిపివేతనిమార్చి 1 నుంచి అమల్లోకి ఎయిరిండియా నిర్ణయం



భువనేశ్వర్ : ఎయిరిండియా కీలక నిర్ణయం తీసుకుంది. బెంగళూరు, ముంబై నుంచి అమెరికాలోని లిశాన్‌ఫ్రాన్సిస్కోలికు నేరుగా వెళ్లే విమాన సర్వీసులను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం వచ్చే ఏడాది మార్చి 1 నుంచి అమల్లోకి రానుంది. ఉత్తర అమెరికా మార్గాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఈ మార్పులు చేపట్టినట్లు ఎయిరిండియా తెలిపింది. విమానాల వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించడం, అలాగే ప్రస్తుతం కొనసాగుతున్న గగనతల ఆంక్షల కారణంగా పెరుగుతున్న నిర్వహణ ఖర్చులను నియంత్రించడమే ఈ నిర్ణయానికి ప్రధాన కారణమని వెల్లడించింది. తాజా నిర్ణయం ప్రకారం భారత్‌లో కేవలం ఢిల్లీ నుంచి మాత్రమే శాన్‌ఫ్రాన్సిస్కోకు నేరుగా విమాన సర్వీసులు కొనసాగుతాయి. ప్రస్తుతం ఢిల్లీ నుంచి వారానికి ఏడు విమానాలు నడుస్తుండగా, వాటిని పది వరకు పెంచనున్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. అలాగే ఢిల్లీ నుంచి టొరంటోకు కూడా వారానికి పది విమానాలు నడపనున్నట్లు తెలిపింది.నిభవిష్యత్తులో గగనతల ఆంక్షలు సడలిస్తే బెంగళూరు, ముంబై నుంచి శాన్‌ఫ్రాన్సిస్కోకు మళ్లీ నేరుగా విమాన సర్వీసులు ప్రారంభించే అవకాశం ఉందని ఎయిరిండియా ప్రతినిధులు తెలిపారు. ఈ నిర్ణయంతో ఇప్పటికే టికెట్లు తీసుకున్న ప్రయాణికులకు ప్రత్యామ్నాయ విమానాల్లో సర్దుబాటు చేయడం లేదా మొత్తం చెల్లింపును తిరిగి అందిస్తామని ఎయిరిండియా స్పష్టం చేసింది.

## నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల ప్రమాణ స్వీకరణ మహోత్సవం



**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం మన వార్త ప్రతినిధి డిసెంబర్ :22** చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీలో రోజు నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకరణ మహోత్సవం ఘనంగా జరిగింది. నికార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన భూక్యా శాంతి. శ్రీ ఉపసర్పంచ్‌గా వాసిరెడ్డి మురళీ గారు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే గ్రామంలోని అన్ని వార్డు సభ్యులు కూడా తమ పదవులపై ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి చుంచుపల్లి మండల కార్యదర్శి హాజరై నూతన ప్రజాప్రతినిధులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. నిప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మారుతీ నగర్ కాలనీ అభివృద్ధికి ముందడుగు : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**–మర్యాదపూర్వకంగా కలిసిన కాలనీవాసులు....**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా డిసెంబర్ 22 మన వార్త :** తుర్కపల్లి బొల్లారంని190 డివిజన్ పరిధిలోని తుర్కపల్లి బొల్లారంలో గల మారుతీ నగర్ కాలనీ అభివృద్ధి లక్ష్యంగా బీఆర్ఎస్ నాయకులు చెలిమెల మహేష్



ఆధ్వర్యంలో కాలనీవాసులు మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. కాలనీలో నెలకొన్న పలు మౌలిక సదుపాయాల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. నిఈ సందర్భంగా కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, వీధిదీపాల ఏర్పాటు, త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ వంటి ప్రజావసర సమస్యలను వివరించారు. ఎన్నో ఏళ్లుగా ఎదురవుతున్న ఇబ్బందుల వల్ల కాలనీవాసులు పడుతున్న కష్టాలను ఎమ్మెల్యే కి వివరించగా, ఆయన సానుకూలంగా స్పందించారు. నికాలనీవాసుల విజ్ఞప్తిని శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో వెంటనే మాట్లాడి మారుతీ నగర్ కాలనీ సమస్యలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులకు అవసరమైన నిధులపై కూడా పరిశీలన చేస్తామని హామీ ఇచ్చారు. నిఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యం. కాలనీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. మారుతీ నగర్ కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తాం అని తెలిపారు. ప్రజలు నేరుగా తమ సమస్యలను తెలియజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. నిఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జావిద్, డోలి రమేష్, ప్రశాంత్ రెడ్డి పాల్గొని కాలనీ అభివృద్ధిపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. అలాగే కాలనీవాసులు రెహ్మాన్, రాజేందర్ రెడ్డి, విజయ్, నారాయణ గౌడ్, సీతారాం, సక్కుబాయ్, మీనాక్షి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యల పరిష్కారంపై ఆశాభావం వ్యక్తం చేశారు. నికాలనీవాసుల ఐక్యతతో, ప్రజాప్రతినిధుల సహకారంతో మారుతీ నగర్ కాలనీ త్వరలోనే సమగ్ర అభివృద్ధి సాధిస్తుందనే నమ్మకాన్ని ఈ సమావేశం మరింత బలపరిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## సుభాష్‌నగర్ లోని సంఘం భవనానికి స్లాబ్ నిర్మాణానికి ముందడుగు

**–ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సొంత నిధులతో స్లాబ్ వేయిస్తానని హామీ...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా డిసెంబర్ 22 మన వార్త:**మల్కాజ్గిరి నియోజకవర్గం సుభాష్‌నగర్ లోని



సంఘం భవనానికి స్లాబ్ వేయించాలని స్థానిక సుభాష్‌నగర్ వాసులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కోరారు. ఈ అభ్యర్థనకు స్పందించిన ఎమ్మెల్యే ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆ సంఘం భవనానికి అవసరమైన స్లాబ్‌ను తన సొంత నిధులతో వేయిస్తానని హామీ ఇవ్వడం స్థానికంగా హర్షాతిరేకాలకు దారి తీసింది. సుభాష్‌నగర్ పరిధిలో ఉన్న ఈ సంఘం భవనం, ప్రాంత ప్రజలకు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు ఎంతో కీలకంగా ఉంది. అయితే, స్లాబ్ లేకపోవడం వల్ల భవనం పూర్తిస్థాయిలో ఉపయోగానికి రాకపోవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు తమ సమస్యను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల విజ్ఞప్తిని గమనించిన ఎమ్మెల్యే అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తూ, ప్రభుత్వ నిధులపై మాత్రమే ఆధారపడకుండా అవసరమైతే వ్యక్తిగతంగా కూడా సహకరిస్తానని స్పష్టంగా తెలియజేశారు. సంఘం భవనానికి స్లాబ్ నిర్మాణం పూర్తయితే, సుభాష్‌నగర్ వాసులకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ కిషోర్ గౌడ్ తో పాటు బస్తీ వాసులు ప్రభాకర్, తులసీరామ్, రాంచందర్, దేవేందర్, ప్రసాద్, మనోజ్, సంపత్, సురేష్, సంతోష్, వెంకటేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే స్పందనకు వారు కృతజ్ఞతలు తెలియజేస్తూ, త్వరితగతిన పనులు ప్రారంభించాలని కోరారు. స్థానికుల సమస్యలను నేరుగా విని, వెంటనే పరిష్కార హామీ ఇవ్వడం ద్వారా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రజల మనసులు గెలుచుకుంటున్నారని సుభాష్‌నగర్ వాసులు అభిప్రాయపడ్డారు. ఈ స్లాబ్ నిర్మాణంతో సంఘం భవనం పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చి, ప్రాంత అభివృద్ధికి మరింత ఊతమిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మహాత్మా గాంధీ పేరును కొనసాగించాలి


**–మధిర మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం...**

**మధిర డిసెంబర్22( మన వార్త):**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (పనికి ఆహార




పథకం) పథకానికి మహాత్మా గాంధీ పేరుని తొలగించాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. దాని స్థానంలో జి రామ్ జి అనే పేరుగా మార్చాలని చూస్తుంది. ఈ చర్యను నిరసిస్తూ భారతదేశ స్వాతంత్రం తీసుకు వచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ పేరును కొనసాగించాలని మధిర మండల ఆర్యవైశ్య సంఘం, పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీల ఆధ్వర్యంలో మధిర మండల రెవెన్యూ అధికారి కి వినతి పత్రం సమర్పించారు. నినిఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారు గుండ్ల నరసింహమూర్తి, పట్టణ ఆర్యవైశ్యంఘం అధ్యక్షులు వంగవేటి రాజశేఖర్, కాంగ్రెస్ పట్టణ కమిటీ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దేవిశెట్టి రంగారావు, మాజీ మండలాధ్యక్షులు పల్లబోతు ప్రసాదరావు, మండల ప్రధాన కార్యదర్శి కాజా చక్రధర్ రావు, వేములపల్లి ప్రసాద్, కోనా నరసింహారావు, నంబూరు మురళీకృష్ణ తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## రోడ్లపై మురికినీరు చేరిన పట్టించుకోరా..?



**–మడుపల్లిలో డ్రైనేజీ నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది...**

**–అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి: సిపిఐ నేతలు...**

**మధిర డిసెంబర్22( మన వార్త ):**మధిర మున్సిపాలిటీ పరిధి మడుపల్లిలో డ్రైనేజీ నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది అని సిపిఐ మడుపల్లి గ్రామ శాఖ నేతలు అన్నారు. మడుపల్లిలో మెయిన్ రోడ్ కి విరువైపున డ్రైనేజీ లేక రోడ్డుపై మురుగునీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుంది అని తెలిపారు. మురికి నీరు రోడ్డుపై నిలవడం వలన ప్రజలు,పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురికి నీరు రోడ్డుపైనే నిలుస్తుండడంతో పరిసరాలు దుర్గంధం వెదజలతున్నాయని సిపిఐ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని కోరారు. సిపిఐ నేతలు ఊట్ల కొండలరావు, పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు,జల్లా బ్రహ్మం,అన్నవరపు సత్యనారాయణ,పంగ శేషగిరిరావు, రంగు నాగ కృష్ణ,శిలువేరు శ్రీనివాసరావు,ఊట్ల కామేశ్వరరావు, నరసింహారావు,ఎస్ కే కొండ,పున్నవల్లి అప్పారావు తదితరులు ఉన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి మైనారిటీ బాయ్స్ క్రీడా పోటీలు ఘనంగా ముగింపు




**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం, డిసెంబర్ 22 (మన వార్త ప్రతినిధి):**ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి మైనారిటీ బాయ్స్ క్రీడా పోటీలు ఘనంగా ముగిశాయి. పోటీల్లో కొత్తగూడెం మైనారిటీ బాయ్స్ పాఠశాల & కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ అన్ని విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. నివిభిన్న క్రీడా పోటీల్లో విజయాలు సాధించిన కొత్తగూడెం మైనారిటీ బాయ్స్ విద్యార్థులు ఓవరాల్ చాంపియన్‌షిప్ కైవసం చేసుకొని విజయకేతనం ఎగరవేశారు. వారి ఆటతీరుతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. నిసందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జీవన్ సార్ విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందిస్తూ, క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణను పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థుల విజయంలో ముఖ్య పాత్ర పోషించిన P.E.T. పీడీ అనిత మేడం మరియు ఓంకార్ సార్లను ప్రత్యేకంగా అభినందించారు. నివిజయంతో పాఠశాలకే కాకుండా కొత్తగూడెం ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు వచ్చాయని పలువురు ప్రశంసించారు.

## వినియోగదారుని హక్కులు తెలుసుకోవాలి



**–ఏ బి జి పి జిల్లా కార్యదర్శి పి. పార్థసారథి....**

**మధిర డిసెంబర్22( మన వార్త):**వినియోగదారులు తమ హక్కులను తెలుసుకోవడం ద్వారా మెరుగైన సమాజాన్ని నిర్మించవచ్చని ఇల్లూరు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సుబ్బారావు అన్నారు. సోమవారం పాఠశాలలో అఖిల భారత గ్రాహక పంచాయతీ ఏ బి జి పి జిల్లా కార్యదర్శి పి. పార్థసారథి ఆధ్వర్యంలో నిర్వహించిన వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. నిఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, వినియోగదారులు కొనుగోలు చేసే ప్రతి వస్తువుపై ఎంఆర్పీ ధర, ఎక్స్‌పయిరీ తేదీ తప్పనిసరిగా పరిశీలించి మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. ఇటీవల ఒక హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థ వినియోగదారుడి క్లెయిమ్ చెల్లించనపుడు, ఏ బి జి పి సంస్థ వినియోగదారుడి తరఫున పోరాడి న్యాయం సాధించిన విషయాన్ని వారు వివరించారు. నివినియోగదారులు మోసపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఏవైనా సమస్యలు ఎదురైతే వినియోగదారులు ఏ బి జి పి సంస్థను సంప్రదిస్తే తగిన సహాయ సహకారం అందిస్తామని తెలిపారు. నిఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఆవల రాంబాబు, బక్షు, సాంబయ్య, సత్యనారాయణ రెడ్డి, ఇందిర, శ్రీనివాస్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## 190 డివిజన్ కొత్త బస్తీకి రైల్వే కల్వర్టు మంజూరు

**–45 ఏళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి బస్తీ వాసుల కృతజ్ఞతలు...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, డిసెంబర్ 22 మన వార్త :**మల్కాజ్గిరి నియోజకవర్గం 190 డివిజన్ పరిధిలోని కొత్త బస్తీ



వాసులు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. రైల్వే కల్వర్టు నిర్మాణానికి 1.40 కోట్ల నిధులు మంజూరు కావడంతో కొత్త బస్తీ వాసుల్లో ఆనందం వెల్లివిరిసింది. నిఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చెలిమెల మహేష్ ఆధ్వర్యంలో కొత్త బస్తీ వాసులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. బస్తీ ప్రజల తరఫున ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నికొత్త బస్తీ ప్రాంతంలో రైల్వే ట్రాక్ కారణంగా కల్వర్టు లేకపోవడంతో గత 45 సంవత్సరాలుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో నీటి ప్రవాహం అడ్డుపడటం, రాకపోకలకు అవరోధాలు, అత్యవసర పరిస్థితుల్లో రాకపోకల సమస్యలు వంటి అనేక బాధలు బస్తీ వాసులను వెంటాడుతున్నాయి. ఈ దీర్ఘకాలిక సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపారు. నిరైల్వే జనరల్ మేనేజర్ ని పలుమార్లు కలిసి సమస్య తీవ్రతను వివరించి, ప్రజల ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితంగా 1.40 కోట్ల వ్యయంతో రైల్వే కల్వర్టు మంజూరైంది. ఈ నిర్ణయంతో కొత్త బస్తీ ప్రజలకు సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న విముక్తి లభించిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జావేద్, ప్రశాంత్ రెడ్డి, మొహమ్మద్ మక్బూల్, మొహమ్మద్ ముక్తార్, సలీం, అజార్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే నాయకత్వం వల్లే ఈ సమస్య పరిష్కారమైందని, ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడిగా మర్రి రాజశేఖర్ రెడ్డి నిలుస్తున్నారని వారు ప్రశంసించారు. కొత్త బస్తీ అభివృద్ధి దిశగా ఇది కీలక ముందడుగని, రానున్న రోజుల్లో మరిన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు మళ్లీ మరోసారి ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు.

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రజా ప్రతినిధులను సన్మానించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**నార్సింగి డిసెంబర్ 22 ( మన వార్త ప్రతినిధి)**మండల కేంద్రంలోని నార్సింగి సర్పంచ్ ఆకుల సుజాత మల్లేశ్ గౌడ్ నివాసం లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు తో గెలిచిన నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని పురస్కరించుకొని, బాధ్యతలు స్వీకరించిన ప్రజా ప్రతినిధులను దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి శాలువాలతో సన్మానించి హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారదర్శక పాలన, సమగ్ర గ్రామాభివృద్ధి దిశగా కృషి చేయాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాయని, అదే స్ఫూర్తితో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని నూతన ప్రజా ప్రతినిధులను కోరారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా, పార్టీలకు అతీతంగా ప్రభుత్వంతో కలిసి ప్రజల సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేయాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, మండల ప్రధాన కార్యదర్శి భూపతి రాజు, మాజీ సర్పంచ్ యెర్రం అశోక్ గుప్తా, శ్రవణ్ కుమార్ (బాబీ), పార్టీ సీనియర్ నాయకుడు శ్రీపతి రావు, యూత్ నాయకులు రాజశేఖర్, ఓం ప్రకాష్ యాదవ్, కందరి నవీన్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన పి విమల శ్రీనివాస్ రెడ్డి



**జహీరాబాద్, డిసెంబర్ 22 (మన వార్త):** జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామ సర్పంచ్ గా పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డిని జహీరాబాద్ ఎంపిడిఓ మహేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. అదే విధంగా గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కూడా పదవి స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో యంపివో అనూష, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, హుగ్గేల్లీ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుమ్మరి రాజు, సీనియర్ నాయకులు మునిందర్ రెడ్డి, బాల్ రాజు, రాజశేఖర్, పాండురంగా రెడ్డి, మోహన్, సిద్దారెడ్డి, ఇసామోద్దిన్, నర్సింహులు, తుక్కారెడ్డి, బోయిని అంజన్న, సతీష్, పోతురాజు నిఖిల్, సంగెం రాములు, ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో అపూర్తి రోడ్డు సమస్యపై వినతి–కట్ల చంద్రశేఖర్ రెడ్డి




**శేరిలింగంపల్లి డిసెంబర్ 22,(మన వార్త ప్రతినిధి)** ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న కట్ల చంద్రశేఖర్ రెడ్డి, జిహెచ్ఎంసి సర్కిల్□21 పరిధిలోని చందానగర్ డివిజన్ ఇందిరానగర్ బస్తి కమిటీ హాల్‌కు వెలే ప్రధాన రోడ్డు గత ఏడు నెలలకుపైగా పూర్తికాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ రోడ్డును తక్షణమే పూర్తి చేయాలని కోరుతూ, ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిహెచ్ఎంసి చందానగర్ సర్కిల్□21 డిప్యూటీ కమిషనర్ శశిరేఖ గారికి వినతి పత్రాన్ని అందజేశారు. అపూర్తిగా ఉన్న రోడ్డు కారణంగా స్థానికులు, వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారని ఆయన వివరించారు. నిఈ సమస్యపై అధికారులు స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని స్థానికులతో పాటు కట్ల చంద్రశేఖర్ రెడ్డి. ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు..

## కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ సర్పంచుల ప్రమాణ స్వీకార మహోత్సవలు

**ములుగు జిల్లా డిసెంబర్22 మన వార్త ప్రతినిధి** ములుగు జిల్లా ములుగు మరియు వెంకటాపూర్ మండలాల్లోని గ్రామ పంచాయతీల నూతన సర్పంచుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు ములుగు నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్ పాల్గొని నూతనంగా ఎన్నికైన సర్పంచులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. నిని అనంతరం గొల్లపల్లి రాజేందర్ గౌడ్ ములుగు, వెంకటాపూర్ మండలాల్లోని ఇంచర్ల, దేవగిరిపట్నం, పంచోత్కుల పల్లె, బంజరుపల్లి, గుర్రంపేట మరియు వెంకటాపూర్ గ్రామాల గ్రామ పంచాయతీలకు నూతనంగా ఎన్నికైన సర్పంచుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొని సర్పంచులు అందరూ పదవి బాధ్యతలు చేపడుతున్నందుకు వారికి నా అభినందనలు తెలుపుతున్న అని, అలాగే వారు నిరంతరం ప్రజా సమస్యల్లో పాల్గొని, ప్రజా సేవ చేయాలని, ప్రజా సమస్యలను తొలగించాలని, అలాగే గ్రామ పంచాయతీ అభివృద్ధికి బాటలు వేసి భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరారు. అలాగే సర్పంచులను గెలిపించుకోవడానికి కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా నిలబడి, మంత్రి సీతక్క అడుగు జాడల్లో, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోకన్న బాటలో నడిచి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. నిని ఈ కార్యక్రమంలో ములుగు గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, ములుగు మండల అధ్యక్షులు ఎండి. చాంద్ పాషా, వెంకటాపూర్ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు మిల్కురి ఐలయ్య, మాజీ ఎంపీటీసీ జంగిలి రవి యాదవ్, చెన్నోజు శ్రీనివాస్, సహకార సంఘ ఉపాధ్యక్షులు మర్రి రాజు, నూతన సర్పంచులు ముసినేపల్లి కుమార్ గౌడ్, పూలమ్మ, గట్టి సింధూజ, కంచం రఘు, కోడూరి రవి, మామిడిశెట్టి సుగుణ, ఉపసర్పంచ్ అశోక్, అజ్జు, మాజీ సర్పంచ్ ఇన్నారెడ్డి, సత్యనారాయణ, మల్లయ్య, మట్టేవాడ తిరుపతి, ఎన్.ఎస్.యూ.ఐ. జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి తో పాటుగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.



## సిద్దిపేటలో ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ & రిజిస్ట్రేషన్ మేళా




**సిద్దిపేట జిల్లా,డిసెంబర్ 22,( మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వాహకుల (ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు) కోసం ఎఫ్ఎస్ఎస్ఏఐ( ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ)లైసెన్స్ , రిజిస్ట్రేషన్ మేళా డిసెంబర్ 23, 2025 నాడు నిర్వహించనున్నట్లు జిల్లా ఆహార భద్రతా అధికారి జయరామ్ తెలిపారు. ఈ మేళా సిద్దిపేట జిల్లా నందు ఇంటిగ్రేటెడ్ జిల్లా కార్యాలయ సముదాయం ( ఐ డి ఓ సి ), గది నెం. ఎఫ్ -27, ఉదయం 11.00 గంటల నుంచి నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రతా కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించబడుతోందనీ తెలిపారు. ఆహార వ్యాపార నిర్వాహకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎఫ్ఎస్ఎస్ఏఐ( ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ ) లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు పొందడం లేదా రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాల కొరకు సంప్రదించవలసిన మొబైల్ నంబర్లు: 9599097265,9398615422

## పాతర్లపల్లి సర్పంచ్ గా వెంకటరమణారెడ్డి ప్రమాణ స్వీకారం..

**ఇల్లందకుంట, డిసెంబర్ 22, (మనవార్త ప్రతినిధి):**పాతర్లపల్లి పంచాయితి నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం చేశారు. నూతన సర్పంచ్ గా బైరెడ్డి వెంకటరమణారెడ్డి, ఉపసర్పంచ్ చల్లూరి కుమార్ మరియు వార్డ్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నూతన పాలకవర్గాన్ని గ్రామస్తులు సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బైరెడ్డి వెంకటరమణారెడ్డి గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పాతర్లపల్లి గ్రామానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఎంపీ నిధులనుంచి, కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి గ్రామ అభివృద్ధి కి తోడ్పాటు ను అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి కాంశెట్టి శ్రీకాంత్, ఆకుల రాజేందర్, అబ్బిడి తిరుపతి రెడ్డి, బైరెడ్డి అమ్మిరెడ్డి, కోడం నవీన్, రోహిణి, శ్రవణ్, మొగిలి,రేణుక, అఖిల, ఈశ్వరమ్మ,సురేందర్ రెడ్డి, బీమ్ రెడ్డి, సమ్మిరెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్లో ఘనంగా జరుపుకున్న జాతీయ గణిత దినోత్సవ వేడుకలు






**–గణిత శాస్త్ర నమూనాలను, రంగవల్లులను ప్రదర్శించిన విద్యార్థులు...**

**బెజ్జంకి, డిసెంబర్ 22( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం పరిధిలోని (ఎల్లంపల్లి)తెలంగాణ మోడల్ స్కూల్లో గణిత శాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మాలోత్ సంగీత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాసాలు, క్విజ్, వ్యాసరచన పోటీలు, వివిధ రకాల గణిత శాస్త్ర నమూనా చిత్రపటాలు, రంగోలి, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మాలోత్ సంగీత మాట్లాడుతూ గణిత శాస్త్ర మేధావి అయిన శ్రీనివాస రామానుజన్ గొప్పతనంను తెలియపరుస్తూ గణిత శాస్త్రం అనేది మదర్ ఆఫ్ ఆల్ సైన్సెస్ అనీ,విద్యార్థులు అలాంటి మేధావులను ఆదర్శంగా తీసుకోవాలని,విద్యార్థులు చాలామంది గణితం అంటేనే భయపడుతున్నారని, వాటి మెలకువలను నేర్చుకుంటే మిగతా అన్ని విషయాల కన్నా గణితాన్ని ఎంతో సులభంగా నేర్చుకోవచ్చని అన్నారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు బహుమతులను పాఠశాల ప్రిన్సిపాల్ మాలోత్ సంగీత అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనం కోసం పని చేసే జర్నలిస్టులకు సమస్యలు

**–ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయాలి...**

**–టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాయకుల డిమాండ్...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 22 మన వార్త :**జనం కోసం నిరంతరం పనిచేస్తున్న జర్నలిస్టులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వాలు ఇప్పటివరకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. నితెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడవ మహాసభ అనంతరం ఎన్నికైన నూతన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిని కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గుమ్మడి ప్రసాద్ జిల్లా కమిటీ నాయకులను అదనపు కలెక్టర్‌కు పరిచయం చేశారు. నిఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పబ్బు మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇంకా అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాటి పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. నిదీనిపై అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, జర్నలిస్టులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కమిటీ నాయకులు తమ సమస్యలను వివరించే వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్‌కు సమర్పించారు. నిఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బాణావత్ రవి నాయక్ మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి టిడబ్ల్యూజేఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్లు, జర్నలిస్టుల పిల్లల విద్య, ఆరోగ్య భద్రత, రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ వంటి కనీస సౌకర్యాల కల్పన కోసం ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ ఉద్యమంలో జర్నలిస్టులంతా ఐక్యంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. నిజిల్లా ఉపాధ్యక్షురాలు కుమ్మడి రోజారాణి మాట్లాడుతూ మహిళా జర్నలిస్టులు భద్రతా సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారి రక్షణకు ప్రభుత్వం తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు సబ్బ రాజేందర్, బాలు, జిల్లా ఉపాధ్యక్షులు రాంబాబు, నరేందర్, సహాయ కార్యదర్శులు సింగం రాజు, సత్యనారాయణ, సభ్యులు పాండు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, దుర్గాప్రసాద్, గుంటి సహదేవ్, రజనీకాంత్, మహేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ట్రైని విద్యార్థుల నైపుణ్యం..




**జమ్మికుంట, డిసెంబర్ 22( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట పట్టణంలోని ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె )ను హన్మకొండ శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెంలో జమ్మికుంట నమూన చిత్రపటం వేశారు. వారి సృజనాత్మకత చూసిన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ విద్యార్థులను అభినందించారు.


## వరదలు, పరిశ్రమలలో ప్రమాదాలు వంటి విపత్తుల సమయంలో సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాలి

**–జిల్లా కలెక్టర్ కే. హైమావతి...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 22,( మన వార్త ప్రతినిధి)**జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డిఎంఏ) ఆదేశాల మేరకు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా వరదల వంటి విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలలో సమగ్ర మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ మాక్ డ్రిల్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వరదలు రావడం, వాగులు ఉప్పొంగడం, ప్రజలు పశువులు నీటిలో చిక్కుకుపోవడం వంటి విపత్తు పరిస్థితుల్లో ప్రజలను, పశువులను కాపాడేందుకు ముందస్తు అవగహన కార్యక్రమం మాక్ డ్రిల్ ఎంతనానో ఉపయోగపడుతుందని తెలిపారు. వరదల సమయంలో జిల్లా యంత్రాంగం తక్షణమే ఎలా స్పందించాలి, వివిధ శాఖలు సమన్వయంతో సహాయక చర్యలను ఎలా అమలు చేయాలి అనే అంశాలపై ప్రత్యక్షంగా ప్రదర్శించారన్నారు. ఈమధ్య జిల్లాల సంభవించిన అధిక వర్షాల సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం స్పందించిన తీరును గుర్తు చేశారు. అదేవిధంగా పారిశ్రామిక ప్రమాదాలు సంభవించినప్పుడు తక్షణమే పరిశ్రమల్లో పనిచేసే సిబ్బంది. రక్షణ చర్యలను పాటిస్తూ ప్రమాదాలకు గురికాకుండా సురక్షితంగా బయటపడాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, అదనపు డీసీపీ సుభాష్ చంద్రబోస్, పోలీస్, ఇరిగేషన్, అగ్నిమాపక శాఖ, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, పశుసంవర్ధక, పరిశ్రమల శాఖ, కార్మిక తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## కానిపర్తి నూతన పాలకవర్గాని సన్మానించిన స్నేహ సేవ ఫౌండేషన్




**కమలాపూర్ డిసెంబర్ 22 మన వార్త ప్రతినిధి.**హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని స్నేహ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కానీ పర్తి గ్రామ నూతనంగా ఏర్పడ్డ పాలకవర్గానికి మరియు గ్రామ సిబ్బందిని అధికారులను సన్మానించారు. స్నేహ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కానిపర్తి గ్రామంలో పుట్టిపెరిగి ఉపాధి కోసం దేశాన్ని వదిలి దుబాయిలో పనిచేస్తూ తను పుట్టిన ఊరికి ఏదైనా సేవ చేయాలన్న సంకల్పంతో గత 13 సంవత్సరాల క్రితం స్నేహ సేవ ఫౌండేషన్ ని స్థాపించారు. తను చదువుకున్న ప్రభుత్వ పాఠశాలతో సేవా కార్యక్రమాన్ని ప్రారంభించిన తను నిరంతరం తన ఊరి బాగోగుల కోసం అలుపెరుగని సైనికుడిగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడని ప్రజలు అన్నారు. తను చేసే మంచి పనులలో తనలాగే సేవ చేయాలనుకున్న తన ఊరి వారిని వారిని స్నేహ సేవ ఫౌండేషన్ లో సభ్యులుగా చేసి మనం మన కోసం కాదు నలుగురి కోసం బ్రతకాలి అన్న కవి కాళోజీ మాటల్ని నిజం చేస్తూ ఊరి ప్రజల ఆదరాభిమానాన్ని అందుకుంటూ స్నేహ సేవ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను తన ఊరి కి పరిమితం కాకుండా మండల స్థాయి తీసుకువెళ్లారు. అంచలంచలుగా స్నేహ సేవ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపించాలని మనస్ఫూర్తిగా కానిపర్తి గ్రామ ప్రజలు ఆ భగవంతున్ని కోరుకుంటూ మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆయురారోగ్యాలతో ఆర్థిక అభివృద్ధి సాధిస్తూ సేవా కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహ సేవ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి నరెడ్ల సీతారాం రెడ్డి, ఉపాధ్యక్షులు మాదిరెడ్డి సంధ్యారాణి, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు జనగాం సుమన్, కార్యదర్శి జనగాని రామ్మోహన్, సహాయ కార్యదర్శి కన్నెబోయిన అశోక్, మాజీ ఎంపీడీవో తొగరి హనుమయ్య ,కోడిగుటి బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తులకు శుభవార్త..

**-హుజురాబాద్ నుంచి శబరిమలైకి సూపర్ లగ్జరీ సర్వీస్...**

**జమ్మికుంట/హుజురాబాద్, డిసెంబర్ 22( మన వార్త ప్రతినిధి):**హుజురాబాద్ మరియు జమ్మికుంట ప్రాంతాల అయ్యప్ప స్వామి భక్తులకు ఆర్టీసీ ఆధ్వర్యంలో శుభవార్త వెలువడింది. ప్రతి ఏడాది మకరజ్యోతి,




మండల పూజల సందర్భంగా లక్షలాది మంది అయ్యప్ప భక్తులు శబరిమలైకి ప్రయాణం చేసే నేపథ్యంలో, భక్తుల సౌకర్యార్థం హుజురాబాద్ నుంచి నేరుగా శబరిమలైకి ప్రత్యేక సూపర్ లగ్జరీ సర్వీస్ బస్సును ఏర్పాటు చేసినట్లు హుజురాబాద్ డిపో మేనేజర్ రవీందర్ నాథ్ తెలిపారు. ఈ సూపర్ లగ్జరీ సర్వీస్ బస్సు జనవరి 12వ తారీకు (ఆదివారం) మధ్యాహ్నం 1.00 గంటలకు హుజురాబాద్ బస్ స్టేషన్ నుంచి బయలుదేరి, జమ్మికుంట మీదుగా శబరిమలైకి చేరుకుంటుందని వెల్లడించారు. ఈ సర్వీస్ ద్వారా భక్తులు సౌకర్యవంతంగా, భద్రతతో శబరిమల యాత్రను పూర్తిచేసుకునే అవకాశం కలగనుందని ఆయన పేర్కొన్నారు. ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ బస్సులో విశాలమైన సీటింగ్ సదుపాయం, మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, కుటుంబ సమేతంగా ప్రయాణించే భక్తులకు ఈ సూపర్ లగ్జరీ సర్వీస్ ఎంతో అనుకూలంగా ఉండనుందని తెలిపారు. శబరిమల యాత్రకు వెళ్లదలచిన అయ్యప్ప స్వామి భక్తులు ముందస్తుగా టికెట్లను బుక్ చేసుకోవాలని, టికెట్ల వివరాలు, ఛార్జీలు, ఇతర సమాచారం కోసం హుజురాబాద్ డిపో కార్యాలయాన్ని లేదా ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్‌ను సంప్రదించాలని సూచించారు. భక్తుల నుంచి మంచి స్పందన లభిస్తే భవిష్యత్తులో మరిన్ని ప్రత్యేక సర్వీసులు నడిపేందుకు చర్యలు తీసుకుంటామని డిపో మేనేజర్ తెలిపారు.నిఅయ్యప్ప స్వామి భక్తుల ఆధ్యాత్మిక భావాలను గౌరవిస్తూ, ప్రయాణంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సర్వీస్‌ను ఉపయోగించుకొని భక్తులు తమ శబరిమల యాత్రను సుఖసంతోషాలతో, భక్తిశ్రద్ధలతో పూర్తి చేసుకోవాలని నిహుజురాబాద్ డిపో మేనేజర్ రవీందర్ నాథ్ కోరారు.

## పదికాలాలు గుర్తుండిపోయే పాలన అందిస్తా-నూతన సర్పంచ్ కాక సత్యన్నారాయణ



**-సుబ్బంపేట గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ కాక సత్యన్నారాయణ ప్రమాణ స్వీకారం...**

**-పంచాయతీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా-నూతన సర్పంచ్ కాక సత్యన్నారాయణ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 22(మనవార్త ప్రతినిధి)**చర్ల మండలంలోని సుబ్బంపేట గ్రామ పంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి జల్లారపు సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల భరిలో గెలిచి నూతన సర్పంచ్ గా ఎన్నికైన కాక సత్యన్నారాయణ ప్రమాణస్వీకారం ఘనంగా జరిగింది. ఈ సందర్బంగా కాక సత్యన్నారాయణ మాట్లాడుతూ నామీద ఉన్న నమ్మకంతో నన్ను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కుల,మత భేదాలు లేకుండా పంచాయతీ అభివృద్ధిలో ఆహర్నిశలు కృషి చేస్తానని,ప్రజలందరూ సహాయసహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇరప.ప్రభాకర్,వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ప్రజాప్రతినిధిలు,ప్రముఖులు, గ్రామపెద్దలు అధికసంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచిని సన్మానించిన యువ నాయకుడు శనిగరపు రమేష్




నడికూడ మండలం నార్లపూర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డు మెంబర్ల ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొని సర్పంచ్ పెద్ద బోయిన రవీందర్ యాదవ్ ని శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం..

**జమ్మికుంట, డిసెంబర్ 22( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట పట్టణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. బి. రమేష్ అధ్యక్షతన సోమవారం ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్ర అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు.వ్యక్తి ఎదుగుదలకు పేదరికం అడ్డుకాదని దానికి రామానుజన్ జీవితమే ఒక ఆదర్శ ప్రాయమన్నారు. గణితం లో పట్టు సాధిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గణితశాస్త్ర విభాగాధిపతి లోఖండే రవీందర్, స్టాఫ్ సెక్రటరీ డాక్టర్. గణేష్, అకాడమీ సమన్వయకర్త డాక్టర్. రాజేంద్రం, భౌతిక శాస్త్ర విభాగాధిపతి వి.కిరణ్ కుమార్ అధ్యాపకులు ఉమకిరణ్ డాక్టర్ మాధవి, రాజకుమార్, డాక్టర్ ఎంబాడి రవి,పీ. శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ రవి ప్రకాష్, డాక్టర్, సుష్మ, డాక్టర్ శ్రీనివాస్, దీనా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ ప్రమాణ స్వీకారం



**వెంకటాపూర్ రామప్ప డిసెంబర్22 మన వార్తా ప్రతినిధి** వెంకటాపూర్ మండల్ నర్సింగాపూర్ గ్రామ నూతన సర్పంచ్ గా మడిపల్లి రాజేశ్వరి ఉపసర్పంచ్ గొర్రె ఓదెలు వార్డు మెంబర్స్ మారపల్లి కుమారస్వామి పొలం లక్ష్మయ్య గుంటి సరస్వతి నూనేటి సమ్మయ్య పొలం మల్లేష్ అల్లం మమత ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎర్రబెల్లి గోపాలరావు తౌటి రెడ్డి మల్లారెడ్డి అల్లం కృష్ణ స్వామి సమ్మక్క గొర్రె సురేష్ అల్లం రాకేష్ సింగిరెడ్డి శ్రీనివాస్ పుణ్యమూర్తి సంపత్ గొర్రె రాజయ్య తక్కల్ల పెల్లి కిషన్ పొలం స్వే జన్ గాజవేనా శ్రీకాంత్ తక్కల్లపల్లి సుమన్ మామిండ్ల రమేష్ ఉడుత మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## చర్ల మండలంలోని నూతన సర్పంచ్లు ,ఉపసర్పంచ్లు ,వార్డ్ మెంబర్లను ఘనంగా సన్మానించిన దొడ్డి తాతారావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 22 (మనవార్త ప్రతినిధి)** చర్ల మండలంలోని స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది సర్పంచులు (కొత్తపల్లి సర్పంచ్ ఉప్పట్ల నాగలక్ష్మి) (ఆర్ కొత్తగూడెం సర్పంచ్ తుర్రం రవికుమార్) (పెద్దమిసిలేరు సర్పంచ్ బెండపోయిన సుహాసిని) (కుదునూరు సర్పంచ్ కుంజా కమల) (తెగడ సర్పంచ్ జమ్ముల మురళీకృష్ణ) మరియు ఉపసర్పంచులను వార్డ్ మెంబర్లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు గారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్ల మండలంలోని నూతనంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులకు ఉపసర్పంచులకు వార్డు మెంబర్లకు చర్ల బిఆర్ఎస్ మండల కమిటీ అభినందనలు తెలియజేస్తున్నాము ప్రతి పంచాయతీ లో మీరందరూ ఐక్యతగా మీ గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని గ్రామ పరిశుభ్రత వీధిలైట్లు మురికి కాలువలు శుభ్రపరుస్తూ ప్రజలకు మంచినీరు అందించడం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయాలి ప్రజలు మీపై ఉన్న నమ్మకం వమ్ము కాకుండా పనిచేసి ఉత్తమ గ్రామపంచాయతీ సర్పంచులుగా పేరు తెచ్చుకోవాలని ఆయన అన్నారు

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణ, డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు

**-జిల్లా కలెక్టర్ కే. హైమావతి...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 22, ( మన వార్త ప్రతినిధి)**సోమవారం హైదరాబాద్ నుండినిప్రత్యేక ఓటరు జాబితా సవరణ, డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలు, ఓటరు మ్యాపింగ్ తదితర అంశాలపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులతోనివీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఎలక్టర్ మ్యాపింగ్‌ను సమర్థవంతంగా చేపట్టాలని, ఓటరు జాబితాల్లో ఉన్న డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలను జాగ్రత్తగా గుర్తించి సరిచేయాలని సూచించారు.నిబ్లర్ ఫోటోలు ఉన్న ఓటరు ఎంట్రీలు, ఒకే వ్యక్తికి సంబంధించిన సమానమైన వివరాలతో ఉన్న డూప్లికేట్ ఎంట్రీలను తప్పనిసరిగా పరిశీలించి సవరణలు చేపట్టాలని, ఓటరు జాబితా పూర్తిగా ఖచ్చితమైనదిగా, విశ్వసనీయంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతగా పరిగణించాలని, నిర్దేశిత గడువులోగా అన్ని దశలను పూర్తి చేయాలని తెలిపారు. ఈ అంశాలను అత్యంత ముఖ్యమైనవిగా పరిగణించి అధికారులు పూర్తి బాధ్యతతో పనిచేయాలని సూచించారు.నిఅనంతరం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూనిప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ా×=) కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని రెండు.నియోజకవర్గాల పురోగతిని గణాంకాల ఆధారంగా సమీక్షించారు. ఓటరు జాబితాలో డూప్లికేట్ ఎంట్రీలు, సమానమైన వివరాలు, బ్లర్ ఫోటోలు వంటి లోపాలను సరిదిద్దడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో స్వీకరించిన దరఖాస్తులు, ఎంట్రీలు, సవరణలు, తొలగింపులు నవీకరణల వివరాలను క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా నమోదు చేయాలని, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణకు సంబంధించిన అన్ని పనులను నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని, ఫీల్డ్ స్థాయిలో తనిఖీలు వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో సూపర్ వైజర్లు, బూతు స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీ ఓటరు జాబితా రూపొందించాలని స్పష్టం చేశారు తెలిపారు. రేపు మధ్యాహ్నం టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని బిఎల్ఓ లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తానని తెలిపారు.నిఈ కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి పౌరునికి ఓటు హక్కు అందేలా చర్యలు తీసుకోవాలని తద్వారా జిల్లాలో ప్రజాస్వామ్య ప్రక్రియ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. సూపర్ వైజర్లు కు లక్ష్యం నిర్దేశించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ నాగరాజమ్మ, ఆర్డీవోలు చంద్రకళ, సదానందం, తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.




## సర్పంచ్ గా సామంతుల గంగవ్వ ప్రమాణ స్వీకారం



**కొడిమ్యాల, డిసెంబర్ 22 మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచునైన "సామంతుల గంగవ్వ" అను నేనుని అంటూ సోమవారం కొండాపూర్ పల్లె గ్రామ పంచాయతీ పాలక వర్గం కొలువుదీరింది. దీనికి సంబంధించిన పనులు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏర్పాట్లు చేశారు. సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు కొండాపూర్ పంచాయతీ కార్యదర్శి సమక్షంలో ఉదయం 12 గంటలకు ప్రమాణ స్వీకారం చేసారు. తొలిరోజు గ్రామాభివృద్ధిపై చర్చ కొనసాగించారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ గుండు రాజు,వార్డు మెంబర్లు దండవేణి తిరుపతి,కోలాపురం సంజీవ్,గుండు అఖిల్,దండవేణి దేవేంద్ర,పల్లె రాజు,కోమిరే పావని,నిమిద్దె నర్సయ్య, కారోబార్ సంతోష్,కుల సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు

# బెల్టు షాప్ నిర్వాహకులకు హెచ్చరిక




**కోహెడ డిసెంబర్ 22 (మన వార్త రిపోర్ట్)** కోహెడ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గల బెల్ట్ షాప్ నిర్వాహకులను ముందస్తుగానే బైండోవర్ చేయడం జరిగింది . బైండోవర్ అయిన వ్యక్తులు మరియు ఇతరులు ఎవరు కూడా బెల్టు షాప్ నిర్వహించవద్దని మరియు బైండోవర్ అయిన వ్యక్తులు మద్యం అమ్మితే ఒక లక్ష రూపాయల జరిమానా మరియు ఆరు నెలల జైలు శిక్ష కు అర్హులు అవుతారు. నికావున కోహెడ మండల పరిధిలోని అన్ని గ్రామాలలోని మద్యం అమ్మడం నిషేధం కావున ఎవరు కూడా మద్యం అమ్మకూడదు బెల్ట్ షాప్ నిర్వహించకూడదు అని కోహెడ ఎస్సై పి అభిలాష్ గారు తెలపడం అయినది.

## వీరబద్రవరం గ్రామపంచాయతి సర్పంచ్ గా షోలం హోంపతీ ప్రమాణాస్వీకారం



**వెంకటాపురం డిసెంబర్ 22 మనవార్త** వెంకటాపురం మండలం వీరభద్రవరం గ్రామపంచాయతీలో సోమవారం రోజున సర్పంచ్ గా షోలం హోంపతీ ప్రమాణస్వీకారం చేశారు. సర్పంచ్ షోలం హోంపతీ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదములు తేలిపారు. మా కుటుంబాన్ని నన్ను ఇంత పెద్ద ఎత్తున ప్రజలు గుండెల్లో పెట్టుకొని ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి రాష్ట్ర మొత్తం వీరభద్రవరం వైపు చూసే విధంగా చేసిన ప్రజలందరికీ జీవితాంతం షోలం వారి కుటుంబం రుణపడి ఉంటుంది. వీరభద్రవరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి సమస్యను నా సమస్యగా భావించి పరిష్కరిస్తారని మీ అందరికీ హామీ ఇస్తున్నాను. గ్రామపంచాయతీని రాష్ట్రంలోని ఆదర్శ గ్రామంగా మీ అందరి సహకారంతో తీర్చిదిద్దుతాను. మా లక్ష్యం ప్రజాసేవ చేయటమే మేము గెలిచింది. ఇక్కడ ఉన్న గ్రామపంచాయతీలో దోచుకోవడానికి కాదు, గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నిలిపి రాష్ట్రస్థాయిలోనే ముందు నిలిపే విధంగా ముందు ఉంటుంది. ఎన్నికల ముందు మీకు ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ పోతాం ప్రజాసేవ చేయడమే మా కర్తవ్యం. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులను ఒక్క రూపాయి కూడా వృధా పోకుండా ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుందో మీ అందరి అభిప్రాయాలు సలహాలు సూచనల మేరకు మా గ్రామ పంచాయతీ పాలకమండలి సూచనలు సలహాల తో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం. ఇంత పెద్ద మొత్తంలో వచ్చి నన్ను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు సదా మీ సేవలో నిసర్పంచ్ షోలం హోంపతి అన్నారు.

# కొలువు దీరిన కొత్త సర్పంచులు..



**జమ్మికుంట, డిసెంబర్ 22( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మండలం మండలంలోని 20 గ్రామాల పంచాయితీలకు నూతనంగా ఎన్నికైన సర్పంచులు కొలువు దీరారు.సర్పంచ్ లతోపాటు ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు బాధ్యతలు చేపట్టారు.నిగ్రామ అభివృద్ధికి పాటుపడుతానాని, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానని,రాజ్యంగంపై విశ్వాసం ఉంచుతామని దైవ సాక్షిగా ప్రమాణం చేశారు.నూతన పాలక మండలికి ఆయా గ్రామాల పెద్దలు,నాయకులు,ప్రజలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కోరపల్లీ గ్రామ సర్పంచిగా కందికట్ల మధుసూదన్,ఉపసర్పంచ్ గా బక్కతట్ల రాజు యాదవ్ పాలక మండలి సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్బంగా సర్పంచి మధుసూదన్ మాట్లాడుతూ గ్రామ సర్పంచిగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలిపారు.గ్రామ అభివృద్ధికి తోపాటు ప్రజల సేవ కోసం అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు.

## నూతనంగా ఎన్నికైన పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించిన అధికారులు...


**చిన్న శంకరంపేట డిసెంబర్ 22 ( మన వార్త ప్రతినిధి)** చిన్నశంకరంపేట గ్రామ సర్పంచ్గా ఎన్ఆర్ఐ కంజర్ల చంద్రశేఖర్, చందాపూర్ సర్పంచ్ గా కృష్ణ గౌడ్, జంగారాయి సర్పంచ్ గా గోపాల్ రెడ్డి, కామారం తండా సర్పంచ్ గా మోహన్ నాయక్, గజగట్లపల్లి సర్పంచ్ గా నాగభూషణం, మిర్జాపల్లి సర్పంచ్ గా సంగని సునీత, ఖాజాపూర్ తండా సర్పంచ్ గా ప్రియా నాయక్, ఖాజాపూర్ సర్పంచ్ గా మన్నే బాలస్వామి లు సోమవారం పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. చిన్న శంకరంపేటలో గెజిటెడ్ అధికారి రవీందర్ రెడ్డి.. సర్పంచ్తో పాటు ఉపసర్పంచ్ భానుప్రసాద్, 12 మంది వార్డు సభ్యులతో ప్రమాణం చేయించారు. గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తామని నూతన పాలకవర్గ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ సర్పంచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ తన తాత శంకరప్ప ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు ఈ పంచాయతీగా తీర్చిదిద్ది కొత్తపుంతలు తొక్కించనున్నట్లు తెలిపారు. తనతో పాటు ఉప సర్పంచ్ భాను ప్రసాద్, వార్డు సభ్యులు యువకులతో కూడిన జట్టుగా అభివృద్ధి కోసం పనిచేస్తామన్నారు. మాజీ సర్పంచ్ లు రాజిరెడ్డి, శ్రీమన్ రెడ్డి మాట్లాడుతూ పాలకవర్గంకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని తెలిపారు. చందాపూర్ సర్పంచ్ కృష్ణా గౌడ్, జంగారాయి సర్పంచ్ గోపాల్ రెడ్డి, ఖాజాపూర్ సర్పంచ్ మన్నే బాలస్వామి, ఖాజాపూర్ తండా సర్పంచ్ ప్రియా నాయక్, గజగట్లపల్లి సర్పంచ్ నాగభూషణం కామారం తండా సర్పంచ్ మోహన్ నాయకులు మాట్లాడుతూ పాలకవర్గ సహకారం తీసుకొని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడం జరుగుతుందని, తమపై నమ్మకం ఉంచి గ్రామస్తులు గెలిపించినందుకు వారికి ఇచ్చిన హామీలన్నీ తప్పకుండా నెరవేరుస్తామని వారు తెలిపారు. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే అభివృద్ధి పనులను కామారం తండా సర్పంచ్ మోహన్ నాయక్, జంగారై సర్పంచ్ గోపాల్ రెడ్డి, పలు పనులను ప్రారంభించారు నూతనంగా ఏర్పాటు చేసిన బోరు మోటార్ను ఆయన ప్రారంభించారు, జంగారై సర్పంచ్ గోపాల్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయగానే గ్రామంలోని అభివృద్ధి పనులపై దృష్టి సారించారు, నీటి సమస్య తీర్చేందుకు పైప్ లైన్ కోసం సంబంధిత అధికారులతో చర్చించారు, చందాపూర్ సర్పంచ్ కృష్ణగౌడ్ గ్రామంలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని గ్రామాన్ని అన్ని రంగాల అభివృద్ధి పరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు యువకులు, మహిళలు, కుల సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధె మా ధ్యేయం..

**-సర్పంచ్ సంతోష గొండస్వామి యాదవ్...**

**నార్సింగి డిసెంబర్ 22 ( మన వార్త ప్రతినిధి)**నార్సింగ్ మండలం శేరిపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులు నేడు ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు, గ్రామ పంచాయతీ లో గ్రామ పురోహితులు రాము పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రత్యేక అధికారి నార్సింగ్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ దేశ్ముఖ్ చేతుల మీదుగా కార్యదర్శి నాగరాజు సమక్షంలో సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. బాధ్యతలు చేపట్టిన పాలక వర్గాన్ని నాయకులు, సన్నిహితులు శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు. నార్సింగ్ జడ్పీటీసీ కృష్ణా రెడ్డి, మండలాధ్యక్షులు కుమ్మరి బాబు, సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ సంతోష వార్డు సభ్యులు అరుణ్ యాదవ్ మాట్లాడుతూ అందరూ కలిసి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని, పార్టీలను పక్కనపెట్టి అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని, గ్రామానికి కావలసిన సంక్షేమ ఫలాలను తీసుకువచ్చి బడుగు బలహీనవర్గాలు పేదలకు న్యాయం చేకూరే లాగా చూస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతోష గొండస్వామి యాదవ్, కార్యదర్శి నాగరాజు, ఉప సర్పంచ్ విజయ్ కుమార్, వార్డు సభ్యులు మల్లేశం, లక్ష్మి, నవీన్ కుమార్, అరుణ్ యాదవ్, మానస కుమార్, మానస నవీన్, శ్రీనివాస్, నవనీత వెంకటేశం, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, వీఆర్ఏ మహేష్ వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## చంద్రుపట్ల గ్రామపంచాయతి సర్పంచ్ గా అనుముల సంధ్యారాణి ప్రమాణస్వీకారం



**వాజేడు డిసెంబర్ 22 మనవార్త** వాజేడు మండలం చంద్రుపట్ల గ్రామపంచాయతీలో సర్పంచ్ గా అనుముల సంధ్యారాణి ( దుర్గం నవీన్ సతీమణి )ప్రమాణస్వీకారం చేసారు.స్థానిక ఎలక్షన్ లో గెలుపొందడంతో సోమవారం రోజున గ్రామపంచాయతిలో పంచాయతీ సెక్రటరీ రవీందర్ అధ్యక్షతన సర్పంచ్ గా అనుముల సంధ్యారాణి, ఉపసర్పంచ్ గా జైని ప్రసన్న, వార్డ్ సభ్యులుగా ఇర్ప సమ్మక్క, సత్యనారాయణ, తొంగలి ఉషారాణి, ఇండ్ల సమ్మయ్య, బాగుతూ ప్రభాకర్, గోగు భవాని, చెన్నూరి నాగభూషణం ప్రమాణస్వీకారం చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతి ప్రజలు పాల్గొని గెలుపొందిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులను సన్మానించారు.

# సిరిసేడు నూతన సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం..



**ఇల్లందకుంట,డిసెంబర్22( మన వార్త ప్రతినిధి):**ఇల్లందకుంట మండలం సిరిసేడు లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్తో పాటు వార్డు సభ్యులు సోమవారం పంచాయతీ ఆవరణలో ప్రమాణ స్వీకారం చేశారు. ఇల్లందకుంట ఎంపీడీఓ రాజేశ్వరరావు హాజరై వారితో ప్రమాణ స్వీకారం చేపించారు. సర్పంచ్ రేనుకుంట్ల శ్యామల - కుమార్ మాట్లాడుతూ.. వార్డు సభ్యుల సహకారంతో గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం, పాఠశాలలు,ఆరోగ్య సేవల మెరుగుదల కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రమాణ స్వీకార అనంతరం గ్రామ పెద్దలు, నాయకులు నూతన ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపసర్పంచ్ నాగపూరి వంశీ, వార్డు సభ్యులు , గ్రామ అభివృద్ధి అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి



**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 22 (మన వార్త ప్రతినిధి):**జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ విభాగం నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను మరింత అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం 129.25 కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయల వ్యయంతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ, ప్రజలకు మరింత చేరువలో వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా ప్రభుత్వ వైద్య కళాశాల ద్వారా వైద్యులు, సిబ్బంది సంఖ్య పెంపొందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ విభాగం నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంతకుముందు పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను పరిశీలించారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక చేయూత అందించి మహిళలు ఆర్థిక స్వావలంబన పొందే విధంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహిళా భవన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లీ మమ్మల్ని సల్లంగా చూడు



**బెజ్జంకి,డిసెంబర్ 22( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామానికి చెందిన హమాలీ కార్మికులు వానాకాలం వడ్ల కొనుగోలు పక్రియ పూర్తయిన శుభ సందర్భంగా హమాలీలు అందరూ కలిసి ఇల్లంతకుంట మండలంలోని అంతగిరి గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయం వద్దకు చేరుకొని, డప్పు చెప్పులు, పోతూ రాజుల విన్యాసాలతో వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించి,గ్రామ ప్రజలు, పాడి,పంటలు బాగుండాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ల గ్రామ హమాలీలు పాల్గొన్నారు.

# వరుస హత్యల కేసులో నిందితుడికి జీవిత ఖైదు...



**-వరుస హత్యల కేసులో నిందితుడికి జీవిత ఖైదు...**

**చిన్న శంకరంపేటని డిసెంబర్ 22ని ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస హత్యలతో సంచలనం సృష్టించిన నిందితుడికి న్యాయస్థానం జీవిత ఖైదు శిక్షతో పాటు రూ. 60,000 జరిమానా విధించిందని జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే, 2024 అక్టోబర్ నెలలో ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో మల్లేష్ అనే వ్యక్తి నవీన్ను బండరాయితో మోదీ హత్య చేసి, మృతదేహంపై చెత్త కాగితాలు వేసి నిప్పంటించిన ఘటన జరిగింది. అనంతరం అదే ఏడాది నవంబర్ నెలలో నిజామాబాద్కు చెందిన స్వామి అనే వ్యక్తితో పరిచయం పెంచుకున్న మల్లేష్, అతడితో కలిసి రైల్లో మీర్జాపల్లికి వెళ్లి అక్కడ మద్యం సేవించిన అనంతరం నిద్రించారు. రాత్రి సుమారు 12.30 గంటల సమయంలో మల్లేష్ స్వామిని బండరాయితో మోదీ హత్య చేసి, మృతదేహంపై సంచి వేసి నిప్పంటించాడు.నిఈ ఘటనలపై ఎస్ఐ నారాయణ గౌడ్ కేసు నమోదు చేయగా, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ వెంకట రాజా గౌడ్ సమగ్ర దర్యాప్తు నిర్వహించి కీలక సాక్ష్యాలను సేకరించారు. రెండు హత్య లలో సాక్ష్యాధారాలను పరిశీలించిన జిల్లా జడ్జి నీలిమ నిందితుడికి జీవిత ఖైదు శిక్షతో పాటు రూ. 60,000 జరిమానా విధించారాని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.నిఈ కేసు విచారణలో పబ్లిక్ ప్రాస్యూటర్ వెంకటేష్ , లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ విట్టల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ అశోక్ కేసులో సహకరించారు.నిఈ కేసులో నిందితుడికి కఠిన శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, సిఐ వెంకటరాజా గౌడ్ ఎస్సై నారాయణ గౌడ్ తో పాటు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# గ్రామ అభివృద్దె మా ధ్యేయం..



**వెంకటాపూర్ రామప్ప డిసెంబర్ 22 మన వార్త ప్రతినిధి** వెంకటాపురం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లుగా ప్రభుత్వం ఏర్పాటు చేసి వారితో నూతన సర్పంచ్ ఉప సర్పంచ్లు వార్డు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం సర్పంచులు మాట్లాడుతూ కోపతాపాలు లేకుండా రాగద్వేషాలు కు పోకుండా గ్రామస్తులు కలుపుకొని ప్రజాప్రతినిధులను అధికారుల సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాతామని అంటున్న సర్పంచులు నిలక్ష్మీదేవి పేటలో సర్పంచ్ గా బొమ్మ కంటి వంశావతి రమేష్ ఉప సర్పంచ్ కొండ తిరుపతి వార్డు సభ్యులును స్పెషల్ ఆఫీసర్ ప్రమాణ స్వీకారం చేయించారు అలాగే సర్పంచ్ ఉప సర్పంచ్లను సన్మానించిన వారిలో మల్లాడి రామ్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చేన్నోజు సూర్యనారాయణ బండ్ల రాజయ్య కట్టె కొల్ల వెంకటేష్ చిర్ర వీరస్వామి రంగిశెట్టి రవి మడిపూజ మహేష్ మూడు విరేష్ బానోత్ భాస్కర్ గ్రామపంచాయతీ సెక్రటరీ శాలువులతో సన్మానించారు అనంతరం సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు అందరూ కలిసి అంబేద్కర్ ఫోటో తోటి సీతక్క ఫోటో తోటి బయలుదేరి ప్రధాన కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి గెలుపు ఉత్సవంలో పాల్గొన్నారు

# నేడు నమోదు లైసెన్స్ మేళా

**-జిల్లా ఆహార తనిఖీ అధికారి వాసురామ్...**

**మంచిర్యాల, డిసెంబర్ 22 (మన వార్త ప్రతినిధి):**జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం మొదటి అంతస్తులు గల ఆహార భద్రతా శాఖ కార్యాలయంలో రాష్ట్ర ఆహార కమిషనర్ ఆదేశాల మేరకు నేడు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వహకుల కొరకు ఎఫ్ఎస్ఎస్ఎఐ నమోదు, లైసెన్స్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఆహార తనిఖీ అధికారి వాసురామ్ ప్రకటనలో తెలిపారు. ఎఫ్ఎస్ఎస్ఎఐ చట్టం ప్రకారం ప్రతి ఆహార వ్యాపారి లైసెన్స్, రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని, లేని వారికి చట్ట ప్రకారం 5 లక్షల రూపాయల జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. లైసెన్స్, రిజిస్ట్రేషన్ కొరకు ఆధార్ కార్డు, పాన్ కార్డు జిఎస్టి, ట్రేడ్ లైసెన్స్, రెంటల్ అగ్రిమెంట్ తీసుకొని రావాలని తెలిపారు. ఇతర వివరాల కొరకు 6300384625 నెంబర్ లో సంప్రదించవచ్చని, జిల్లాలోని వ్యాపార నిర్వాహకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# గడ్డం వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం



**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 22 (మన వార్త ప్రతినిధి):**పెద్దపల్లి పార్లమెంట్ స్థానం నుండి లోక్ సభ సభ్యుడిగా గడ్డం వెంకటస్వామి అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన గడ్డం వెంకటస్వామి వర్ధంతి వేడుకలలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా యువజన క్రీడా సేవల శాఖ అధికారి హనుమంత రెడ్డి లతో కలిసి గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడిగా గడ్డం వెంకటస్వామి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. మహనీయులు ఆచరించిన మార్గాన్ని అనుసరిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రశీకల కుంటను కాపాడండి....



**-వినతిపత్రం అందజేసిన బీజేపీ...**

**నాయకులునార్సింగి డిసెంబర్ 22** నార్సింగ్ శివారులోని షేర్ పల్లికి వెళ్లే రోడ్ లో ఉన్న బ్రశీకల కుంటను కాపాడాలని బిజెపి నాయకులు తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

# నూతన సర్పంచ్ బాధ్యతను స్వీకరించిన కే.ఎస్. నికిత



**పెబ్బేరు.డిసెంబర్ 22 (మన వార్త ప్రతినిధి)** గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డ్ మెంబర్లు ప్రత్యేక అధికారుల చేతుల మీదిగా పంచాయితీ కార్యదర్శి, ఆధ్వర్యంలో నూతన సర్పంచి మరియు వార్డ్ మెంబర్ల ప్రమాణస్వీకారాలను నిర్వహించారు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క గెలుపొందిన రాజకీయ నాయకులు పంచాయితీ డెవలప్మెంట్ కు సహకరించాలని గెలుపొందిన వ్యక్తులతో భారత రాజ్యాంగం సాక్షిగా గ్రామ ప్రజల డెవలప్మెంట్ ను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరికి నిత్యం అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి తోడ్పడాలని తాసిల్దార్ మురళి గౌడ్ అన్నారు,ఈ కార్యక్రమంలో నూతన సర్పంచి ప్రమాణ స్వీకార అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కి గ్రామ ప్రజలకు సేవ చేసుకునే అవకాశం నాకు వచ్చింది అని ప్రతి ఒక్కరికి నేను నిత్యం అందుబాటులో ఉంటానని చిన్న పెద్ద అనే తేడా లేకుండా నాతోటి ప్రతినిధులతో మరియు ప్రతిపక్ష నాయకులతో పక్షపాతం లేకుండా ప్రతి ఒక్కరిని గౌరవించుకుంటూ కొనసాగిస్తానని ఆయన అన్నారు, అనంతరం వార్డు మెంబర్లు కూడా ప్రమాణ స్వీకారం చేశారు,ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, నాయకులు,రాజకీయ అనుభవిజ్ఞులు ప్రతిపక్ష నాయకులు హాజరయ్యారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 23 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే...**

**రాజన్న సిరిసిల్ల డిసెంబర్ 22 (మన వార్త )**ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. నిఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన వరిష్కరించాలని ఆదేశించారు.నిఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....నిప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



# హన్మాజీపేటలో అపురూప దృశ్యం: ఒకే వేదికపై ప్రమాణ స్వీకారం చేసిన తల్లి, కొడుకులు...



**వేములవాడ డిసెంబర్ 22 (మన వార్త )**రాజకీయ క్షేత్రంలో వారసత్వ రాజకీయాలు మనకు కొత్తేమీ కాదు. కానీ, ఎటువంటి రాజకీయ అండదండలు లేని ఒక సామాన్య రైతు కుటుంబం నుండి ఇద్దరు వ్యక్తులు ప్రజాప్రతినిధులుగా ఎన్నికవ్వడం ఒక సంచలనం. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ గ్రామీణ మండలంలోని హన్మాజీపేట గ్రామం సోమవారం ఇటువంటి ఒక చారిత్రాత్మక సన్నివేశానికి సాక్ష్యంగా నిలిచింది. ఒకే కుటుంబానికి చెందిన తల్లి ఆవునూరి శంకరవ్వ ఉపసర్పంచ్‌గా, ఆమె కుమారుడు ఆవునూరి కార్తీక్ వార్డు సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ విజయం వెనుక ఉన్న నేపథ్యం ఎంతో స్ఫూర్తిదాయకమైనది. ఒకవైపు మట్టిని నమ్ముకుని బతికే సామాన్య రైతు మహిళ శంకరవ్వ అయితే, మరోవైపు ఆమె భర్త శంకరయ్య సుదీర్ఘ కాలం పాటు గల్ఫ్ దేశంలో కార్మికుడిగా శ్రమించారు. దాదాపు 25 ఏళ్ల పాటు ప్రవాస జీవితం గడిపి, సొంత ఊరిపై మమకారంతో తిరిగి వచ్చి ప్రస్తుతం వ్యవసాయం చేసుకుంటున్న శంకరయ్య కుటుంబానికి ఈ పదవులు దక్కడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఒక గల్ఫ్ కార్మికుడి కష్టం, ఒక రైతు మహిళ పట్టుదల ఈ రోజు వారిని గ్రామ సేవకులుగా నిలబెట్టాయి. మరోవైపు చదువుకున్న యువత రాజకీయాలకు దూరంగా ఉండాలనే నేటి కాలంలో, పీజీ పూర్తి చేసిన కార్తీక్ తీసుకున్న నిర్ణయం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఉన్నత చదువులు చదివి, మంచి ఉద్యోగ అన్వేషణలో ఉన్న కార్తీక్, పుట్టిన ఊరి అభివృద్ధి కోసం రాజకీయాల్లోకి రావాలని నిశ్చయించుకున్నారు. విశేషమేమిటంటే, కార్తీక్ భార్య అనూష కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి అయినప్పటికీ, తను మాత్రం గ్రామ రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించి వార్డు సభ్యుడిగా విజయం సాధించారు. చదువుకున్న యువత పల్లె ప్రగతిలో భాగస్వాములవ్వాలన్న సంకల్పం అతనిలో స్పష్టంగా కనిపిస్తోంది. ప్రమాణ స్వీకార వేదికపై పక్కపక్కనే నిలబడి బాధ్యతలు స్వీకరించిన ఈ తల్లి కొడుకులను చూసి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అనుభవం కలిగిన తల్లి మార్గదర్శకత్వంలో, ఆధునిక ఆలోచనలు కలిగిన విద్యావంతుడైన కొడుకు తోడైతే హన్మాజీపేట ఆదర్శ గ్రామంగా మారుతుందనడంలో సందేహం లేదు. సామాన్యులు సైతం సేవా దృక్పథంతో ముందుకు వస్తే ప్రజలు బ్రహ్మరథం పడతారని నిరూపించిన ఈ కుటుంబం ఇప్పుడు యావత్ జిల్లాకే ఒక స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తోంది.

# ఇంటర్ స్టేట్ కరాటే పోటీలలో వేములవాడ విద్యార్థులకు పతకాలు



**వేములవాడ డిసెంబర్ 22 (మన వార్త )**ఇంటర్ స్టేట్ కరాటే పోటీలలో వేములవాడ పట్టణానికి చెందిన ఒకినవా స్పోర్ట్స్ కరాటే అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు వెండి, కాంస్య పత కాలు సాధించారు. ఆదివారం పెద్ద పె ల్లి జిల్లా రామగుండం శ్రీ శ్రీనివాస గార్డెన్లో ఒ కి నావా మార్షల్ ఆర్ట్స్ ఇంటర్ స్టేట్ కరాటే పోటీలను రెడ్ డ్రాగన్ కరాటే ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటర్ స్టేట్ స్థాయి కరాటే పోటీలలో విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ఒకి న వా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఫౌండర్ అబ్దుల్ మన్నన్ పేర్కొన్నారు., కుమితే విభాగాలలో సిహెచ్. సూర్య జయచంద్ర, అఖిల్, క టాస్ విభాగంలో రోనిత్ బంగారు, కు మితే క టాస్ విభాగంలో బొడిగె క్రాంతి వెండి, కటాస్, కు మి తే విభాగంలో రానా విరాట్ కాంస్య, గ్రి షిత్ కుమార్, జశ్వంత్, విహాన్ కుమార్, రిశ్వంత్ కు కాంస్య పతకాలు సాధించారు. వీరిని ఒ కినా వా అకాడమీ గ్రాండ్ మాస్టర్ ఎస్.శ్రీనివాసన్, డిప్యూటీ గ్రాండ్ మాస్టర్లు కె. వసంత్ కుమార్, కుమార్, సంపత్ కుమార్, మొండయ్య అభినందించారు. జట్టు మేనేజర్లుగా వేములవాడ ఇన్స్ట్రక్టర్స్ కనకరపు రాజశేఖర్, ఎం. తిరుపతి పాల్గొన్నారు.

# నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ గుగులోతు మంగ, ఉప సర్పంచ్ తడికల నరేష్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 22( మన వార్త ప్రతినిధి)**చర్ల మండలం లింగాపురం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిగెలిచినా సర్పంచ్ సర్పంచ్ ఉప సర్పంచ్, వార్డు మెంబర్స్ ఉదయం 10 గంటలకు గ్రామ సభ్యుల, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి సర్పంచ్ గూగులోతు మంగ ఉప సర్పంచ్ తడికల నరేష్ లు ప్రజలు, గ్రామపెద్దలు ఓటువేసి మమ్మల్ని గెలిపించిన వారందరికి కృతజ్ఞతలు చెబుతూ గ్రామంలో ఎటువంటి సమస్య ఉన్న పరిష్కారం చేస్తానని ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణస్వీకారంలో పాల్గొన్న వార్డు మెంబర్ లు 1.పూనం మహాలక్ష్మి2. పూజారి దివ్య3. నందుల వరలక్ష్మి 4.గొప్ప లీల 5.తడికల నరేష్ 6. ముడెం లావణ్య7. దేవరకొండ సాయి8. తోటపల్లి పార్వతిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు రామకృష్ణ ఎర్రంకి బాబ్జి ఎర్రంకి రామారావు ఆవుల శ్రీనివాసరావు ఆవుల బాబురావు ఆవుల పుల్లారావు మేడిచర్ల రామ్మోహన్ మేడిచర్ల వీర కుమార్ చింతలపూడి లక్ష్మీనారాయణ మేడబత్తిని బుల్లి బాబు తడికల వెంకటేశ్వర్లు తడికల నాగేశ్వరరావు కర్రి అబ్బాయి మాజీ సర్పంచ్ సరియం రాధా మేడబత్తిని మనోహర్ కాకర్ల జై బాబు గుండ్ల రంజిత్ గుండ్ల ఆనంద్ మైప చిరంజీవి సల్ల పవన్ కుమార్ చల్ల సంతోష్ తడికల సాయిబాబు మేడబత్తిని వాసు బాబు కాకర్ల సత్యేంద్ర కుమార్ ముత్యాల సంపత్ అడ్డగర్ల రాఘవేంద్ర కుమార్ ముడెం ఆదినారాయణ సోయం సీతారాం రాంబాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సైదాబాద్ సర్పంచ్ గా రాజారాం పాలకమండలి ప్రమాణ స్వీకారం..



**జమ్మికుంట, డిసెంబర్ 22( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మండలం సైదాబాద్ గ్రామ పంచాయితీ పాలక మండలికి సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు.గ్రామ సర్పంచిగా పుప్పాల రాజారాం బాధ్యతలు చేపట్టారు.రాజారాం కుటుంబం గ్రామ ప్రజలకు సేవలందిస్తూ రాజకియ బంధం బలపడింది.రాజారాం తండ్రి సర్పంచిగా ప్రజలకు సేవలందించారు.గత ప్రభుత్వ హయములో తన సతీమణి సర్పంచిగా ప్రజల చేత ఎన్నుకోబడి ప్రజలు సేవలందించారు.ప్రస్తుతం రాజారాం ను ప్రజలు సర్పంచిగా ఎన్నుకున్నారు.గ్రామ ప్రజలకు అందించిన సేవలకు అత్యధిక మెజారిటీతో గెలిపించుకో వడంతో హ్యాట్రిక్ కొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యధిక మెజారిటీతో సర్పంచిగా గ్రామ ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ పదవి మరింత బాధ్యతగా భావిస్తున్నానని చెప్పారు.గతంలో చేసిన అభివృద్ధికి మించిన అభివృద్ధి చేస్తానని చెప్పారు.అభివృద్ధి తోపాటు గ్రామ ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలు నా సలహాలు గా భావించి వారి సమస్యలు పరిష్కరిస్తూ మెరుగైన సేవలు అందిస్తానని తెలిపారు.

# ఏకగ్రీవమైన సర్పంచ్ ,ఉప సర్పంచ్ లను ప్రమాణ స్వీకారం చేయించిన స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి



**వెంకటాపూర్ రామప్ప డిసెంబర్22 మన వార్త ప్రతినిధి** వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ లో సోమవారం స్పెషల్ ఆఫీసర్ గా భాగ్యలక్ష్మి సర్పంచ్ మడిపల్లి రాజేశ్వరి ఉపసర్పంచ్ గొర్రె ఓదెలు వార్డు సభ్యులు తో ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం గ్రామస్తులు ముఖ్య నాయకులు సర్పంచ్ ఉప సర్పంచ్లకు వార్డు సభ్యులకు శాలువలతో సన్మానించారు అలాగే కాలం ఫౌండేషన్ వ్యవ్థాస్థాపకా అధ్యక్షులు మహమ్మద్ సర్వర్ అహ్మద్ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు కేతిరి రాధిక నల్లబెల్లి భాస్కర్ అంగన్వాడి టీచర్ ఎర్రబెల్లి సరోజన ఆశ వర్కర్ పొలం రాజ్యలక్ష్మి గ్రామ ముఖ్య నాయకులు ఎర్రబెల్లి గోపాలరావు గొర్రె ఎల్లయ్య అల్లం ఓదేలు టి మల్లారెడ్డి, అల్లం రాకేష్ గొర్రె సురేష్ పు నిమూర్తి సంపత్ నువ్వ నేటి సమ్మయ్య అల్లం కిష్టస్వామి పోలాం చిన్న తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## మీ డబ్బు మీ హక్కు' ద్వారా క్లయిమ్ చేసుకోని సొమ్మును తిరిగి పొందండి

**–లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి...**

**మంచిర్యాల, డిసెంబర్ 22 (మన వార్త ప్రతినిధి):** బ్యాంకులు, భీమా సంస్థలు, పోస్టాఫీసులలో క్లయిమ్ చేసుకోని సొమ్మును తిరిగి పొందేందుకు ప్రభుత్వం మీ డబ్బు – మీ హక్కు ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి ప్రకటనలో తెలిపారు. బ్యాంక్ ఖాతాలలో ఉన్న డిపాజిట్లు, భీమా సంస్థలలో మిగిలిపోయిన డబ్బులను సంబంధీకులు పొందేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపట్టిందని, ఇందులో భాగంగా డిసెంబర్ 24వ తేదీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ సేవను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అక్టోబర్ నుండి డిసెంబర్ 31వ వరకు ప్రత్యేక శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 1 లక్షా 38 వేల ఖాతాలలో 32.7 కోట్ల రూపాయలు నిల్వ ఉన్నాయని తెలిపారు. ప్రజల సొమ్ము ప్రజలకే చేరాలనే ఉద్దేశ్యంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐఆర్డిఎఐ, పిఎఫ్ఆర్డిఎ వంటి జాతీయ స్థాయి సంస్థలు, బ్యాంకులు, భీమా సంస్థలు ఉమ్మడిగా ఈ శిబిరాలను నిర్వహిస్తున్నాయని, ప్రత్యేక శిబిరంలో ఆస్తుల క్లయిమ్ విధానంపై మార్గ నిర్దేశం ఇవ్వడం జరుగుతుందని, బ్యాంకులలో క్లయిమ్ చేయని డిపాజిట్లు ఉన్న వారు ఉద్గం వెబ్సైట్ ద్వారా వివరాలు పొందవచ్చని,ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి


**–రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి...**

**మంచిర్యాల, డిసెంబర్ 22 (మన వార్త ప్రతినిధి):** రాష్ట్రంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసి



త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, ఈఆర్ఓలు, ఎఈఆర్ఓ లతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, పట్టణ ప్రాంతాలలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ రోజుకి 10 వేల చొప్పున చేస్తూ, నిర్దిష్ట గడులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే వారంలోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వృద్ధి నమోదు కావాలని, మ్యాపింగ్ ప్రక్రియతో పాటు ఓటర్ల జాబితాలో బ్లర్ ఫోటోగ్రాఫ్, స్మాల్ ఫోటోగ్రాఫ్, ఇంప్రాపర్ ఫోటోగ్రాఫ్ ల గుర్తింపు చేపట్టాలని, ఫారం 8 ద్వారా అసలైన ఫోటోగ్రాఫ్ సేకరించి నవీకరించాలని, ఈ ప్రక్రియ జనవరి 13, 2026 లోగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, బిఎల్ఓల వారీగా సమీక్ష నిర్వహించి పురోగతి లేని బిఎల్ఓ లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాట్రియాల సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన స్రవంతి రాజేందర్ గుప్తా...



**రామయంపేట డిసెంబర్ 22 ( మన వార్త ప్రతినిధి)** రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ గా గెలుపొందిన కొత్త స్రవంతి రాజేంద్ర గుప్తా నేడు పదవి బాధ్యతలు చేపట్టారు,రామాయంపేట మండలం కాట్రియాల సర్పంచ్ గా కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా లో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు, గ్రామ అభివృద్ధి మా లక్ష్యం అని, గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని, గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె కోరారు. పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని గ్రామంలో ఉన్న సమస్యలన్నింటినీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తానని ఆమె తెలిపారు,


## కార్మెల్ అకాడమీలో ముందస్తు క్రిస్మస్ సంబరాలు




**మందమర్రి, డిసెంబర్ 22 (మన వార్త ప్రతినిధి):** కార్మెల్ అకాడమీ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సింగరేణి సంస్థ ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ హాజరయ్యారు. వేడుకలలో భాగంగా జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న మ్యాథమెటిక్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ముందుగా రామానుజన్ చిత్రపటానికి ఏరియా జిఎం రాధాకృష్ణ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గణిత శాస్త్రానికి పునాదులు వేసిన అసాధారణ మేధావి శ్రీనివాస రామానుజన్ కృషి, మేధస్సు, పట్టుదల ఆలోచన శక్తి, ఎన్నో గణిత సిద్ధాంతాలను ప్రపంచానికి అందించిన గణిత మేధావని, ఆవిష్కరణలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తునే ఉంటాయని తెలిపారు. వారి మార్గంలో నూతన ఆవిష్కరణలకు తోడ్పాటునిస్తున్న ఉపాధ్యాయులు గణితం అంటేనే జీవితం అని జీవితంలో ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని పరిష్కారం లేని సమస్య లేదని ఆత్మస్థైర్యంతో విద్యార్థులు ముందుకు సాగాలని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు జాతీయ గణిత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ పయసు, ఫాదర్ సాఫిన్, ఫాదర్ జిజో, కార్మెల్ పాఠశాల డైరెక్టర్ జేవీఆర్ రెక్స్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా కర్కపట్ల గ్రామ పంచాయతీ పాలక వర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం

**సిద్దిపేట జిల్లా డిసెంబర్ 22, ( మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం కర్కపట్ల



గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు, నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కవిత నర్సింలు, ఉప సర్పంచ్ అన్వర్ పాషా, వార్డు సభ్యులు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలుపుతూ, మా గెలుపుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, కర్కపట్ల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని అన్నారు అనంతరం, కర్కపట్ల గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులను సన్మానించిన సీనియర్ నాయకులు సుగుణాకర్ రెడ్డి, రాళ్ళబండి బాలకృష్ణ మాట్లాడుతూ నూతన సర్పంచ్ కవిత నర్సింలు, ఉప సర్పంచ్ అన్వర్ పాషా, వార్డ్ సభ్యులకు అభినందనలు తెలిపారు కర్కపట్ల గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడాలని, గ్రామస్తులు అందరితో మమేకమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధులను సద్వినియోగం చేసుకుంటూ, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని గ్రామ పంచాయతీ పాలకవర్గానికి,గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వార్డ్ సభ్యులు, పాలే మహేందర్, ఐలేని యాదవ్,కల్పన,నవనీత,భాగ్యమ్మ,గణేష్,నరేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## B. R. S పార్టీ నూతన సర్పంచులకు సన్మానం : లింగాల రమణారెడ్డి



**వెంకటాపూర్ రామప్ప డిసెంబర్ 22 మన వార్తా ప్రతినిధి** స్థానిక సంస్థ ఎన్నికలలో బి ఆర్ఎస్ పార్టీ గెలిచిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ వారికి సన్మానం చేయడం జరిగింది. మండలంలోని పాలంపేట నర్సాపూర్ మల్లయ్య పల్లె చక్రవర్తి పల్లె వెలుర్లపల్లె పాపయ్య పల్లె లక్ష్మీపురం గ్రామల సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించిన మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి ఈ కార్యక్రమంలో మండలంలోని మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరం సందర్శన..



**జమ్మికుంట, డిసెంబర్ 22( మన వార్త ప్రతినిధి):** జాతీయ వంధ్యత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం టీం బి ఆధ్వర్యంలో సోమవారం జమ్మికుంట పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం లోని విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. ఈ శిబిరాన్ని హుజూరాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ కంటి చూపు సమస్య రాకుండా ఉండాలంటే ఆకుకూరలు,గుడ్లు,చిలగడ దుంపలు,క్యారెట్లు,విటమిన్ సి నిమ్మ,బాదం, పొద్దుతిరుగుడు విత్తనాలు, చిక్కుళ్ళు మనం తినే ఆహారంలో భాగంగా చేర్చుకోవాలని తద్వారా కంటిచూపు మెరుగుపడుతుందని ఎవరికైనా కంటిచూపు సమస్య వస్తే ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా వెంటనే కంటి పరీక్షలు చేసుకోని కంటిని సంరక్షించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ శిబిరంలో దృష్టిలోపం గల 20 మంది విద్యార్థులకు కంటి అద్దాల కొరకు ఆర్డరు పెట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే వైద్యాధికారి డాక్టర్ మొగిలి, ఆప్తమాలిక్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ ,ప్రిన్సిపాల్ సుప్రియ, ఫార్మసిస్ట్ పుష్పాంజలి, ఏఎన్ఎంలు ప్రమీల,ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## పదవి కాదు ప్రజాసేవే నా లక్ష్యం



**–ఇల్లంతకుంట గ్రామపంచాయతీలో నూతన పాలకవర్గం అధికారిక బాధ్యతల స్వీకారం...**

**ఇల్లంతకుంట,డిసెంబర్ 22 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో రెండో విడత ఎన్నికల్లో ప్రజల విశ్వాసంతో విజయం సాధించిన నూతన పాలకవర్గం సోమవారం అధికారికంగా బాధ్యతలు చేపట్టింది. సర్పంచ్ మామిడి రాజు,ఉపసర్పంచ్ మూగు రాజుతో పాటు వార్డు సభ్యులు గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ,నూతన పాలకవర్గం ప్రజల ఆశలు,ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ గ్రామ అభివృద్ధికి అంకితభావంతో ముందుకు సాగాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో సమిష్టి కృషి అవసరమని,ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని అన్నారు. అనంతరం సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ తనపై గ్రామ ప్రజలు ఉంచిన నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయనని స్పష్టం చేశారు. తాను పదవికి పరిమితమయ్యే సర్పంచ్ కాదని,ప్రతి ఇంటి అవసరాన్ని తన బాధ్యతగా భావించే సేవకుడిగా పనిచేస్తానని తెలిపారు. గ్రామాభివృద్ధే ధ్యేయంగా ప్రతి వార్డుకు సమాన న్యాయం జరిగేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతానని అన్నారు. పారదర్శక పాలనతో పాటు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వాన్ని అందిస్తానని పేర్కొన్నారు. గ్రామంలో ఎలాంటి భేదభావాలకు తావులేకుండా ప్రతి ఒక్కరినీ కలుపుకొని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. తన విజయానికి కారణమైన గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజల నమ్మకమే మూలధనం

**–అనంతారం గ్రామపంచాయతీలో నూతన పాలకవర్గం బాధ్యతల స్వీకారం...**

**ఇల్లంతకుంట,డిసెంబర్ 22 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామపంచాయతీలో



రెండో విడత ఎన్నికల్లో ప్రజల విశ్వాసంతో విజయం సాధించిన నూతన పాలకవర్గం సోమవారం అధికారికంగా బాధ్యతలు చేపట్టింది. సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం,ఉపసర్పంచ్ కదం జయంత్‌తో పాటు వార్డు సభ్యులు గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయనని స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధే ధ్యేయంగా ప్రతి వార్డుకు సమాన న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పారదర్శక పాలనతో పాటు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే సర్పంచ్‌గా పనిచేస్తానని తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరినీ సమానంగా చూసుకుంటూ సమన్వయంతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు. తన విజయానికి కారణమైన గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ అధికారి ఎంపీడీవో శశికళ,గ్రామపంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ఏఎస్పీగా రుత్విక్ సాయి ఐపీఎస్ నియామకం

**–జిల్లా ఎస్పీ మహేష్ బి గితేను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఏఎస్పీ రుత్విక్ సాయి....**

**–శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం: వేములవాడ ఏఎస్పీగా రుత్విక్ సాయి బాధ్యతల స్వీకరణ.....**




**వేములవాడ డిసెంబర్ 22 (మన వార్త )** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ సబ్ డివిజన్ అదనపు పోలీస్ సూపరింటెండెంట్ (ఏఎస్పీ)గా రుత్విక్ సాయి ఐపీఎస్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. విధుల్లో చేరిన అనంతరం ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆయనకు శుభాకాంక్షలు తెలిపి, పుష్పగుచ్ఛం అందజేసి విధుల్లోకి ఆహ్వానించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఏఎస్పీ రుత్విక్ సాయి మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా వేములవాడ పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు పర్యవేక్షిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొని నూతన ఏఎస్పీకి అభినందనలు తెలిపారు.

## రీ రిలీజ్ సందడిలో టాలీవుడ్ పండగ..




**హైదరాబాద్** ఈ ఏడాది ముగింపు దశకు చేరుకుంటున్న వేళ టాలీవుడ్ బాక్సాఫీస్ మరోసారి పండగ వాతావరణాన్ని సంతరించుకుంది. కొత్త సినిమాలతో పాటు అగ్ర హీరోల క్లాసిక్ చిత్రాలు రీ□రిలీజ్ కావడంతో థియేటర్ల వద్ద సందడి కనిపిస్తోంది. ఈ క్రమంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన జల్సా, సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన మురారి చిత్రాలు మళ్లీ వెండితెరపై ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యాయి. ఈ రెండు సినిమాల రీ□రిలీజ్ వార్తలతో సోషల్ మీడియాలో అభిమానుల మధ్య చర్చలు ఊపందుకున్నాయి. ఏ సినిమాకు ఎక్కువ ఆదరణ లభిస్తుందన్న ప్రశ్నలు తలెత్తినా, దీన్ని పోటీగా కాకుండా సంబరంగా మార్చాలని అభిమానులు భావిస్తున్నారు.నిమహేష్ బాబు కెరీర్‌లో మురారి ఒక ప్రత్యేకమైన మైలురాయి. కుటుంబ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న ఈ చిత్రం, రీ□రిలీజ్‌తో మరోసారి అన్ని వర్గాల ప్రేక్షకులను థియేటర్లకు రప్పించే అవకాశముంది. మరోవైపు పవన్ కళ్యాణ్ మాస్ స్టైల్, బలమైన డైలాగ్స్‌తో సాగిన జల్సా ఇప్పటికీ అభిమానులకు ఫేవరెట్. ఈ చిత్రానికి మరింత ప్రత్యేకత ఏమిటంటే, ప్రారంభంలో వినిపించే వాయిస్ ఓవర్‌ను మహేష్ బాబు అందించడమే. ఈ అంశం రెండు హీరోల అభిమానులను ఒకే చోట కలిపే అరుదైన అనుభూతిని కలిగిస్తోంది.నిఒక అగ్ర హీరో సినిమాకు మరో అగ్ర హీరో వాయిస్ ఇవ్వడం టాలీవుడ్‌లో ఉన్న స్నేహభావానికి నిదర్శనంగా పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. అందుకే జల్సా, మురారి రీ□రిలీజ్‌లను క్లాష్‌గా చూడకుండా, అభిమానులందరూ కలిసి జరుపుకునే వేడుకగా మార్చుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతున్న వేళ ఈ రెండు క్లాసిక్ సినిమాలు మరోసారి థియేటర్లలో మాయ చేయడం టాలీవుడ్‌కు ఆరోగ్యకరమైన సంకేతంగా మారింది.

## ఎన్‌బీకే 111 కోసం బాలయ్య గట్టిప్లాన్..



**హైదరాబాద్** గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ హీరోగా, గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం ఎన్‌బీకే 111పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ కోసం బాలయ్య ప్రత్యేక సన్నాహాలు ప్రారంభించినట్లు సినీ వర్గాలు తెలిపాయి. ఈ చిత్రంలో ఓ కీలక స్పెషల్ ఎపిసోడ్‌లో బాలకృష్ణ యంగ్ గెటప్‌లో కనిపించనున్నారని సమాచారం. ఆ లుక్‌ను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ప్రస్తుతం ఆయన ఫిజిక్, స్టైల్‌పై ప్రత్యేకంగా కసరత్తులు చేస్తున్నారని తెలుస్తోంది. పాత్రకు పూర్తిగా న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఎక్కడా రాజీ పడకుండా సిద్ధమవుతున్నారని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ యంగ్ గెటప్ ఎపిసోడ్ సినిమాకు ప్రధాన హైలైట్‌గా నిలిచి అభిమానులకు గూస్‌బంప్స్ ఇవ్వడం ఖాయమని టాక్ వినిపిస్తోంది.నిచారిత్రక నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రంలో బాలకృష్ణ మహారాజు పాత్రలో దర్శనమివ్వనున్నారని సమాచారం. పవర్, గ్రాండ్‌నెస్, మాస్ ఎలివేషన్లతో పాటు చారిత్రక వైభవాన్ని తెరపై ఆవిష్కరించేందుకు దర్శకుడు గోపీచంద్ మలినేని గట్టి కృషి చేస్తున్నారని తెలుస్తోంది. స్క్రిప్ట్ నుంచి విజువల్స్ వరకూ ప్రతి అంశాన్ని అత్యంత జాగ్రత్తగా రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా నయనతార నటిస్తుండగా, బాలయ్య□నయనతార జోడీ మరోసారి తెరపై ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.నిఇటీవల గోపీచంద్ మలినేని సామాజిక మాధ్యమ వేదికగా స్పందిస్తూ, ఈ చిత్రం మరింత భారీగా ఉండబోతోందని, బాలకృష్ణతో మరోసారి పని చేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. నందమూరి బాలకృష్ణ కెరీర్‌లో ఇది 111వ చిత్రం కావడం ఈ ప్రాజెక్ట్‌కు మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది. మాస్ అంశాలు, పీరియాడిక్ టచ్, యంగ్ గెటప్ ఎపిసోడ్ వంటి ప్రత్యేకతలతో ఈ సినిమా బాలయ్య కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. అభిమానులు అధికారిక అప్డేట్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, ఎన్‌బీకే 111 బాక్సాఫీస్ వద్ద భారీ సంచలనం సృష్టించనుందన్న నమ్మకం బలంగా వ్యక్తమవుతోంది.

## అప్పుడు పూర్తిగా కుంగిపోయా..




**హైదరాబాద్** 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో భారత్ ఓటమి పాలైన తర్వాత తాను తీవ్ర మానసిక వేదనకు గురయ్యానని, ఒక దశలో క్రికెట్‌కు వీడ్కోలు పలకాలనే ఆలోచన కూడా వచ్చిందని భారత సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ వెల్లడించారు. హరియాణాలోని గురుగ్రామ్‌లో జరిగిన మాస్టర్స్ యూనియన్ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆ చేదు అనుభవాలను ఆయన భావోద్వేగంతో గుర్తుచేసుకున్నారు.నిప్రపంచకప్ ఫైనల్ ఓటమి తర్వాత జట్టంతా తీవ్ర నిరాశలోకి వెళ్లిందని రోహిత్ తెలిపారు. ఆ సమయంలో ఏం జరిగిందో నమ్మలేని స్థితిలో ఉన్నామని, వ్యక్తిగతంగా ఆ ఓటమి తనను చాలా లోతుగా కుదిపేసిందన్నారు. 2022లో కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచే ప్రపంచకప్ గెలవడమే లక్ష్యంగా నిరంతరం శ్రమించామని, టీ20 ప్రపంచకప్ అయినా లేదా 2023 వన్డే ప్రపంచకప్ అయినా ట్రోఫీ సాధించాలనే ఒక్క ఆలోచనతోనే ముందుకెళ్లామని చెప్పారు. అలాంటి పరిస్థితుల్లో ఫైనల్‌లో ఓటమి ఎదురవడంతో పూర్తిగా శక్తి కోల్పోయినట్టుగా అనిపించిందని రోహిత్ చెప్పారు.నిఆ ఓటమి నుంచి బయటపడటానికి దాదాపు రెండు నెలల సమయం పట్టిందని, ఎంత కష్టపడినా ఫలితం అనుకూలంగా రాకపోతే ఇలాంటి భావోద్వేగాలు రావడం సహజమేనని పేర్కొన్నారు. ప్రపంచకప్ కల చెదిరిపోయిన తర్వాత క్రికెట్ తన నుంచి అన్నీ తీసుకుపోయినట్టు అనిపించిందని, అప్పుడే రిటైర్మెంట్ ఆలోచన కూడా వచ్చిందన్నారు. అయితే జీవితం ఇక్కడితో ముగియదని తనకు తానే ధైర్యం చెప్పుకున్నానని తెలిపారు.నిఆ తర్వాత 2024 టీ20 ప్రపంచకప్‌పై దృష్టి పెట్టి, గత ఓటమి జ్ఞాపకాలను పక్కన పెట్టినట్లు రోహిత్ చెప్పారు. అదే క్రమంలో ఆయన కెప్టెన్సీలో భారత జట్టు 2024లో పొట్టి ప్రపంచకప్‌ను సొంతం చేసుకోవడం విశేషం. ఆ విజయం అనంతరం రోహిత్ అంతర్జాతీయ టీ20 క్రికెట్‌కు వీడ్కోలు పలికారు.నిగమనించదగ్గ విషయం ఏమిటంటే, 2023 ప్రపంచకప్ టోర్నమెంట్ మొత్తం భారత జట్టు అజేయంగా ఫైనల్‌కు చేరింది. కానీ తుదిపోరులో బ్యాటింగ్, బౌలింగ్ రెండింట్లోనూ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్ సెంచరీతో చెలరేగడంతో ఆసీస్ ఆరోసారి ప్రపంచకప్‌ను గెలుచుకుంది. ఆ ఓటమి జ్ఞాపకాలు ఇప్పటికీ భారత అభిమానులను వెంటాడుతూనే ఉన్నాయన్నది కఠినమైన నిజం.

## అది నా ఫేవరెట్ షాట్ ఫామ్‌ను పూర్తిగా వినియోగించుకుంటున్నా: జెమీమా



**విశాఖపట్నం** శ్రీలంకతో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా విశాఖపట్నంలో జరిగిన తొలి మ్యాచ్‌లో భారత మహిళల జట్టు ఘన విజయం సాధించింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంకను భారత బౌలర్లు 20 ఓవర్లలో 121 పరుగులకే కట్టడి చేశారు. అనంతరం 122 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ 14.4 ఓవర్లలోనే 2 వికెట్ల నష్టానికి లక్ష్యాన్ని ఛేదించి 8 వికెట్ల తేడాతో విజయం అందుకుంది.నిఈ మ్యాచ్‌లో జెమీమా రోడ్రిగ్స్ అద్భుతంగా రాణించింది. 69 పరుగులతో అజేయంగా నిలిచి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. ఆమె ఇన్నింగ్స్‌లో టైమింగ్, ప్లేస్‌మెంట్, ఆత్మవిశ్వాసం స్పష్టంగా కనిపించాయి. ఈ ప్రదర్శనకు గాను జెమీమాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.నిమ్యాచ్ అనంతరం మాట్లాడిన జెమీమా తన ఫామ్‌పై స్పందిస్తూ, మంచి టచ్‌లో ఉన్నప్పుడు దానిని పూర్తిగా ఉపయోగించుకోవాలన్నదే తన ఆలోచనగా చెప్పింది. ఆఫ్‌సైడ్‌లో లేట్ కట్ షాట్ తనకు ఎంతో ఇష్టమని, అక్కడ ఎంతమంది ఫీల్డర్లు ఉన్నా గ్యాప్‌ను గుర్తించి షాట్లు ఆడేందుకు ప్రయత్నిస్తానని వివరించింది. అదే తన ఫేవరెట్ షాట్ అని చెప్పింది.నిపిచ్ పూర్తిగా ఫ్లాట్‌గా లేదని, కొంచెం నెమ్మదిగా ఉందని తెలిపిన జెమీమా, తాను మంచి టచ్‌లో ఉండటంతో దూకుడుగా ఆడానని పేర్కొంది. స్కోరు గురించి ఎక్కువగా ఆలోచించలేదని, పరిస్థితులను అర్థం చేసుకుని బ్యాటింగ్ చేయడంపైనే దృష్టి పెట్టానని వెల్లడించింది. గతంలో జరిగిన విషయాలకంటే ప్రస్తుత సిరీస్‌పైనే దృష్టి పెట్టామని, త్వరలో జరగనున్న టీ20 ప్రపంచకప్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ సిరీస్‌ను సన్నాహకంగా ఉపయోగించుకుంటున్నామని స్పష్టం చేసింది.నిభారత్, శ్రీలంక మధ్య రెండో టీ20 మ్యాచ్ డిసెంబర్ 23న విశాఖపట్నంలోనే జరగనుంది. ఈ విజయంతో సిరీస్‌ను శుభారంభం చేసిన భారత జట్టు, తదుపరి మ్యాచ్‌లోనూ అదే జోరును కొనసాగించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

## నూతన సర్పంచ్ లను సన్మానించిన బైరెడ్డి భగవాన్ రెడ్డి



**వెంకటాపూర్ రామప్ప డిసెంబర్22 మన వార్త ప్రతినిధి** ప్రభుత్వం అందించే నిధులను సక్రమంగా వినియోగించుకునీ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలినినితెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ-శిశు సంక్షేమశా మంత్రి,దనసరి.అనసూయ(సీతక్క) ఆదేశాలమేరకు,,వెంకటాపూర్(రామప్ప)మండలంలోని పలు గ్రామాలలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను శాలువాతో సన్మానించి,శు భాకాంక్షలు తెలియజేసిన తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్ డైరెక్టర్-బైరెడ్డి.భగవాన్ రెడ్డి నివారితోపాటు,,నిమండల వర్కింగ్ ప్రెసిడెంట్-బండి.శ్రీనివాస్,మాజీ వీస్రా-బుర్ర.సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు-నీరేటి.మొగిలి మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచులకు సన్మానించిన వెల్జాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కల్వకుర్తి డిసెంబర్ 22 మన వార్త ప్రతినిధి** తలకొండపల్లి మండలంలోని పడకల్ సర్పంచ్ గా ఎన్నికైన డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి ని, లింగరావుపల్లి సర్పంచ్ గా ఎన్నికైన కాసు శ్రీనివాస్ రెడ్డిని, చీపునుంతల సర్పంచ్ ఎన్నికైన గుజ్జల లక్ష్మమ్మ ఆశన్నని వారి వారి గ్రామాలలో సన్మానించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్, చర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి జి శ్రీనివాస్ మూర్తి,అంబాజీ,మాజీ సింగిల్ విండో చైర్మన్ ఏ అంజయ్య గౌడ్, రేవంత్ రెడ్డి మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షులు ఆసిఫ్ అలీ మండల మాజీ అధ్యక్షుడు గుజ్జుల మహేష్ పి అశోక్ బాబు, ఏ వెంకటరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ లు బి నర్సింలు, ఎం.ఏ అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మండల మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జి.జనార్ధన్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడుచెన్నకేశవులు,రఘుపతి,నాయకులు కే .ప్రకాష్ రెడ్డి, ఆర్ శ్రీశైలం, ఆర్ సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ చంద్రశేఖర్ ను సన్మానించిన వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పరంజ్యోతి గుప్తా...




**చేగుంట డిసెంబర్ 22 ( మన వార్త ప్రతినిధి )**చిన్న శంకరంపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన ఎన్నారై చంద్రశేఖర్ను వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అయిత పరంజ్యోతి గుప్త శాలువాతో ఘనంగా సన్మానించారు, చిన్న శంకరంపేట సర్పంచ్ గా గెలుపొందిన చంద్రశేఖర్ కు ఆయన శు భాకాంక్షలు తెలిపారు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.

## గుగ్గిళ్ల గ్రామపంచాయతీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం

**-పంచాయతీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా...**
**-సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య...**

**బెజ్జంకి,డిసెంబర్ 22(మనవార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి వంశీ, ఏపీవో రాజాబాబు ఆధ్వర్యంలో నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గుగ్గిళ్ల గ్రామ నూతన పంచాయితీ పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ మా మీద ఉన్న నమ్మకంతో మమ్మల్ని గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు లబ్ధిదారులందరికీ చేరే విధంగా కృషి చేస్తామని,అలాగే కుల,మత భేదాలు లేకుండా పంచాయతీ అభివృద్ధిలో ఆహర్నిశలు కృషి చేస్తామని,ప్రజలందరూ సహాయసహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుగ్యాన్ని లావణ్య, వార్డు సభ్యులు కొంకటి సంపత్,దూశెట్టి రాజిరెడ్డి, పోతూ భూలక్ష్మి,సీత రేణుక, ర్యాకం అనిత,పంతంగి వెంకటేష్ గౌడ్,కొంకటి సురేష్, కొంకటి కుమార్,గుగ్గిళ్ల లావణ్య గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనలకు విరుద్దంగా మార్కెట్ కమిటీ అధ్యక్ష ఎన్నికలు

**మందమర్రి, డిసెంబర్ 22 (మన వార్త ప్రతినిధి):**పట్టణ వ్యాపారస్తుల సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మార్కెట్ కమిటీ అధ్యక్ష ఎన్నికలు నిబంధనలకు విరుద్దంగా జరిగాయని ఒక వ్యక్తి కి అనుకూలంగా సంబంధిత ఎన్నికల కమిటీ, గవర్నర్ బాడీ నడుచుకుందని దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని వ్యాపార కమిటీ అధ్యక్ష ఎన్నికల పోటీదారుడు మాయ రమేష్ తెలిపారు. సోమవారం పట్టణ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాయ రమేష్ మాట్లాడుతూ, వ్యాపార కమిటీ నిభందనలకు విరుద్దంగా ఎలాంటి వ్యాపార సముదాయాలు లేని నిర్వహకులను ఓటరు లిస్టులో చేర్చి ఎన్నికలలఛ పూర్తిగా అవకతవకలకు పాల్పాడ్డారని ఆరోపించారు. ఒక షాప్ కు ఒక ఓటు అనే నిభందన ఉన్నా దానిని ఉల్లంగించారని, కొందరికి షాప్ లు లేనప్పటికి షాప్ లు ఉన్నట్లుగా, షాప్ లు ఉన్నా ఎలాంటి వ్యాపారాలు చేయని వారికి ఓటు హక్కు కల్పించి ఇష్టరాజ్యాంగ వ్యవహరించారని అన్నారు. గవర్నర్ బాడీ, ఎన్నికల కమిటీ సభ్యులు దొంగ ఓట్లు చేర్చడంలో తమ వంతు సహకారం అందించారని తెలిపారు. దీనిపై సంబంధిత ఎన్నికల కమిటీ సభ్యులు, గవర్నర్ బాడీ పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాధు చేయనున్నట్లు తెలిపారు. అలాగే అధ్యక్ష ఎన్నిక చెల్లుబాటుపై కోర్టు లో కేసు వేసి న్యాయ పోరాటం చేయనున్నట్లు తెలిపారు.



# సర్పంచులకు ఘన సన్మానం..



**జమ్మికుంట, డిసెంబర్ 22( మన వార్త ప్రతినిధి):** సీనియర్ నాయకుడు, మాజి సర్పంచి పొనగంటి మల్లయ్య నూతన గ్రామ సర్పంచులను సోమవారం ఘనంగా సన్మానించారు.ని జమ్మికుంట మండలంలోని నూతనంగా మాచినపల్లి గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన పర్లపల్లి విజయ్ ని, మడిపల్లి గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన మ్యాకమల్ల తిరుమల వెంకటేష్, గంగ్రపల్లి గ్రామ సర్పంచ్ గా ప్రమాణస్వీకరం చేసిన తోట కవిత లక్ష్మణ్, బిజిగిషరీఫ్ గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన రాచపల్లి వనజ రాజయ్య, వాగొడ్డురామన్న పల్లె గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన చింతం శ్రీలత రాంబాబు, బీంపెల్లి గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన వాసలా శ్రీనివాస్ లను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఆయనతో పాటు ని మాజీ కౌన్సిలర్ పొనగంటి సారంగం, పొనగంటి రాము, మరియు ఏభూషి ఓదెలు, పాతకాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఉప సర్పంచ్లను ఘనంగా సన్మానించిన బేడ బుడగ జంగాల అధ్యక్షుడు కళ్యాణం వెంకటయ్య



**కల్వకుర్తి. డిసెంబర్ 22. మన వార్త ప్రతినిధి** దేవరకొండ నియోజకవర్గం లోని ఎల్లేటి బావి గ్రామపంచాయతీ సర్పంచ్ కోటకుమారి అలివేల వైఫ్ ఆఫ్ కోటకుమారి వెంకటయ్య.ఉప సర్పంచ్ చిత్తారి సునీత వైఫ్ ఆఫ్ పెద్దులు ను ప్రమాణ స్వీకారం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన స్థానిక బేడ బుడగ జంగాల సంఘం అధ్యక్షులు కళ్యాణం వెంకటయ్య. సర్పంచును ఉపసర్పంచ్ లను పూలమాలలు వేసి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అడ్వైజ్ కమిటీ మెంబర్ చిత్తారి శివరాములు మాజీ కౌన్సిలర్ చిత్తారి శ్రీనివాసులు చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా బేడ బుడగ జంగాల అధ్యక్షులు కళ్యాణం వెంకటయ్య మాట్లాడుతూ సర్పంచ్ గా కోటా కుమారి అలివేల వైఫ్ ఆఫ్ కోటకుమారి వెంకటయ్య. ఉప సర్పంచ్ గా సిత్తారి సునీత వైఫ్ ఆఫ్ పెద్దులు ఎల్లేటి బావి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గా గణ విజయం సాధించారని ఈరోజు వారి ప్రమాణస్వీకారం సందర్భంగా వారిని స్థానిక కల్వకుర్తి బేడ బుడగ జంగాల సంఘం తరఫున ఘనమైన సన్మానం చేయడం జరిగిందని వారు ముందు ముందు ఎన్నో ఉన్నత పదవులు పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి జంబులు.చిత్తారి శివరాములు. కొండపల్లి కృష్ణయ్య.తదితరులు పాల్గొనడం జరిగింది


## ప్రజల సంక్షేమమే లక్ష్యం సర్పంచ్‌లు అభివృద్ధికి జోడెద్దుల్లా పని చేయాలి



**-మనకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్...**

**ఇల్లంతకుంట,డిసెంబర్ 22 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రత్యేకంగా పాల్గొన్నారు.ప్రజల సంక్షేమం,గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం సర్పంచ్‌లు జోడెద్దుల్లా పని చేయాలని ఆయన హృదయపూర్వకంగా సూచించారు.ఈ సందర్భంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి తదితరులతో కలిసి ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్‌పేట సర్పంచ్ కంటం లావణ్య,ఓబుళాపురం సర్పంచ్ వికృతి స్నేహ,కిష్టాపూర్ సర్పంచ్ జక్కుల మల్లవ్వ,కందికట్కూర్ సర్పంచ్ చింతపల్లి విజయమ్మ,పొత్తూరు సర్పంచ్ పట్నం అశ్విని,గాలిపల్లి సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి,వంతడుపుల సర్పంచ్ మడ్కడి లావణ్య,గొల్లపల్లి సర్పంచ్ రడం లక్ష్మీ, ఆరేపల్లి సర్పంచ్ మరిజె మోహన్ రావు, తాళ్ళల్లపల్లి సర్పంచ్ మీసాల కనకరాజు,సోమారం పేట వార్డు సభ్యులను శాలువాలు,మెమోంటోలు అందిస్తూ సన్మానించారు.రసమయి బాలకిషన్ తెలిపారు,మానకొండూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలపర్చిన 72 మంది సర్పంచ్‌లు ఎన్నికై ప్రజల విశ్వాసానికి ప్రతిఫలమిచ్చారన్నారు.రాబోయే జడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు అధిక స్థానాల్లో విజయం సాధిస్తారని ఆయన భావించారు.మానకొండూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ రెండో స్థానంలో ఉందని,సొంత గ్రామం పచ్చునూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి 5వ స్థానంలో నిలిచారని,మహాత్మనగర్‌లో కూడా ఓటమి చెందినట్లు తెలిపారు.అంతేకాకుండా,గ్రామాల్లో సర్పంచ్‌లు ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్ట, సుఖాల్లో పెద్దన్న పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు.ప్రతి ఊరు చేరినప్పుడు జననేత రసమయి బాలకిషన్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టి,ఆడబిడ్డలు మంగళహారతులతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ రవిందర్ రెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ వేణురావు,కంటం రాములు,సిద్ధం శ్రీనివాస్,బిల్లవేని పర్శరాం,సీనియర్ నాయకులు కెవిఎన్ రెడ్డి,ఆరే కొమురయ్య,దేవేందర్ రెడ్డి,ర్యాగటి రమేష్,బుర్ర స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దంపల్లి గ్రామ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గం ప్రమాణ స్వీకారం..



**జమ్మికుంట, డిసెంబర్ 22( మన వార్త ప్రతినిధి ):**మండలపరిధిలోని పెద్దపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు సోమవారం పంచాయతీ ఆవరణలో స్పెషల్ ఆఫీసర్ డి శివకుమార్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు.గ్రామ సర్పంచ్ ఎగిత పద్మ ,ఉపసర్పంచ్ దొడ్డే నాగరాజు, వార్డు సభ్యులు నూతనంగా ఎన్నికైన పాలకవర్గంతో స్పెషల్ ఆఫీసర్ శివకుమార్, గ్రామ కార్యదర్శి ప్రదీప్ లు కలిసి నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో సోమవారం రోజున ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎగిత పద్మ, ఉపసర్పంచ్ దొడ్డే నాగరాజు మాట్లాడుతూ వార్డు సభ్యుల సహకారంతో గ్రామ అభివృద్ధి ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు, గ్రామ ప్రజలందరూ మాపై నమ్మకంతో గ్రామ సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు వారికి అన్నివేళలా అందుబాటులో ఉండి ఏ కష్టం వచ్చినా మీకు తోడుగా ఉంటూ మన గ్రామాన్ని మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దామని అన్నారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం పాఠశాలలో ఆరోగ్య సేవలో మెరుగుదల కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రమాణ స్వీకార అనంతరం గ్రామ పెద్దలు నాయకులు నూతన ప్రజా ప్రతినిధులను శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డి శివకుమార్, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్, ఉపసర్పంచ్ దొడ్డే నాగరాజు, వార్డు సభ్యులు, గ్రామ అభివృద్ధి అధికారులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చి దిద్దుతాం...



**-కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్...**

**జమ్మికుంట, డిసెంబర్ 22( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మండలంనితనుగుల గ్రామ పంచాయతీ నిసర్పంచ్ జెక్కే కిరణ్ ,ఉప సర్పంచ్, గౌరవ వార్డు సభ్యులకు సన్మానం చేసి గ్రామపంచాయితీ కార్యాలయంలో శు భాకాంక్షలు తెలియజేసిన హుజురాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఉప సర్పంచ్, గౌరవ వార్డు సభ్యులకు గ్రామపంచాయితీ కార్యాలయంలో శుభాకాంక్షలు తెలియజేసిన హుజురాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ నివొడితల ప్రణవ్ నిగ్రామాల్లో నెలకున్న సమస్యలకు,వాటి పరిష్కారానికి వారధిగా గ్రామ సర్పంచుల పాలన కొనసాగించాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు.సోమవారం రోజున హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల గ్రామాల్లో నూతనంగా కొలువుదిరిన గ్రామ పంచాయతీల పాలకవర్గ నూతన ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని,సమస్యలపై ఈ ప్రాంత బిడ్డగా తన దృష్టికి తీసుకొస్తే మంత్రుల దృష్టికి తీసుకెళ్లి ఎక్కువ నిధులు కేటాయిస్తామని తెలిపారు.గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అనేక సంక్షేమ అభివృద్ధి జరిగిందనీ గ్రామాల్లో కూడా అదే రకమైన పాలన కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాణినికేతన్ హై స్కూల్లో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు...



**ఇల్లంతకుంట,డిసెంబర్ 22 (మన వార్తా ప్రతినిధి);**ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణినికేతన్ హై స్కూల్లో గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.భారతదేశ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా సోమవారం పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ప్రపంచంలోని గణిత మేధావులలో శ్రీనివాస రామానుజన్ అగ్ర గన్యులు అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు గణిత ఆకృతులైన రూట్, పై,ఈ క్వాలిటీ,పర్సెంటేజ్, 1729లను ప్రదర్శించారు. విద్యార్థులకు గణిత టాలెంట్ టెస్ట్,క్విజ్.గణిత ప్రాజెక్టుల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి,ప్రిన్సిపల్ శ్రీనిధి,గణిత ఉపాధ్యాయులు రాజు,రమేష్,రాజు,శ్రీనివాస్,సంతోష్,జలజ,రేణుకల తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.